
# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 08, డిసెంబర్ 2025 | 16 పేజీలు




16లో..

## ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది

- ప్రతీ ఒక్కరు ఓటు వేయాలి
- పోస్టల్ బ్యాలెట్‌కోసం ఫెసిలిటేషన్‌కేంద్రం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా




## హన్మకొండ జిల్లాలో..
# ఎన్నికల హీట్

జిల్లాలో తుది జాబితా సిద్ధం

అభ్యర్థుల పోటాపోటీ - ఏకగ్రీవాల ప్రభావం

హనుమకొండ బ్యూరో డిసెంబర్ 7: ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల దిశగా హనుమకొండ జిల్లాలో అభ్యర్థుల పోటీ హీట్ పుంజుకుంది. రెండు విడతల్లో మొత్తం పది మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తవడంతో తుది జాబితా విడుదలైంది. జిల్లా వ్యాప్తంగా ఏకగ్రీవాలు చోటుచేసుకున్నప్పటికీ, పోటీ రంగం మరింత కఠినతరమైంది. మొదటి విడత: భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మొదటి విడతలో 496 సర్పంచ్, 1747 వార్డు నామినేషన్లు అందగా, పరిశీలన తరువాత 396 సర్పంచ్, 1699 వార్డు అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయి. ఉపసంహరణలు ఎక్కువ – 127 సర్పంచ్, 207 వార్డులుఏకగ్రీవాలు ప్రభావం

2లో..



2లో..

## మొదటి విడత ఎన్నికలకు..
# సిద్ధంగా ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ డిసెంబర్ 7 ప్రభాతవార్త

జిల్లాలో రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో జరిగే గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల ఎన్నికలకు అన్ని విధాల సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో ఈనెల11వ తేదీన జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి పర్వతగిరి మండలాల్లో జరిగే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల పోలింగ్ కౌంటింగ్, తదితర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కు ముందస్తు ఏర్పాట్లు పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, బస్సు పోలీసు బందోబస్తు ఫోటో ఓటర్స్ స్లిప్పుల పంపిణీ ఈనెల 8వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలానికి రెండు హరిత పోలింగ్ కేంద్రాలు ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి ఇబ్బంది లేకుండా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు



2లో..

# బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి

### ప్రతి పక్షాలు చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొనండి

### మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పిలుపు

ములుగు బ్యూరో ,డిసెంబర్ 7,(ప్రభావితవార్త)

వికసిత్ భారత్ పేరుతో కార్పొరేట్ నిర్మాణాన్ని చేపట్టిన ఆర్.ఎస్.ఎస్ బీ.జే.పీ ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పోరాడాలనిప్రతిపక్షాలు నిర్వహించ తలపెట్టిన అఖిల భారత నిరసన కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని పోరాడాలని మావోయిస్టు తెలంగాణా రాష్ట్ర అధికార ప్రతినిధి పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. మోదీ అమిత్ షాల నాయకత్వాన నవంబర్ 28,29,30 తేదీలలో రాయపూర్ లో

## హనుమకొండ జిల్లాలో ఎన్నికల హీట్

(మొదటి పేజీ తరువాయి..)

– 5 సర్పంచులు, 153 వార్డులుపోటీలో ఉన్నవారు తగ్గింపు – 264 సర్పంచ్, 1339 వార్డులుమొత్తం 4 గ్రామపంచాయతీలు పూర్తిగా ఏకగ్రీవం అయ్యాయి.అలాగే భీమదేవరపల్లి మండలంలోని గాంధీనగర్ పంచాయతీలో కేవలం సర్పంచ్ పదవే ఏకగ్రీవం కావడం విశేషం.రెండో విడత: ధర్మసాగర్ నుంచి పరకాల వరకుధర్మసాగర్, హసన్‌పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో 524 సర్పంచ్, 1834 వార్డు నామినేషన్లు దాఖలయ్యాయి.402 సర్పంచ్, 1797 వార్డు నామినేషన్లు చెల్లుబాటు6 సర్పంచ్, 120 వార్డు స్థానాలు ఏకగ్రీవం1442 వార్డ్–248 సర్పంచ్ అభ్యర్థులు తుది రేసులోకి విడతలో 5 గ్రామపంచాయతీలు పూర్తిగా ఏకగ్రీవం కావడం గమనార్హం.అలాగే హసన్‌పర్తి మండలంలోని అర్వపల్లి పంచాయతీలో కేవలం సర్పంచ్ స్థానమే ఏకగ్రీవం అయింది.ఏకగ్రీవాల వెనుక రాజకీయ సమీకరణలు..!జిల్లాలో రెండు విడతల్లో కలిపి 11 పూర్తి ఏకగ్రీవ గ్రామాలు, అలాగే రెండు చోట్ల సర్పంచ్ స్థానాలు మాత్రమే ఏకగ్రీవం కావడం రాజకీయ చర్చలకు దారితీసింది. స్థాయి నేతలు, మద్దతు సమీకరణలు, ఒత్తిడి రాజకీయాల ప్రభావం ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. పోటీల సంఖ్య తగ్గినప్పటికీ, తుది రేసులో ఉన్న అభ్యర్థుల పోరు హనుమకొండలో ఎన్నికల రంగాన్ని మరింత వేడెక్కించనుంది.

## మొదటి విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

పక్కాగా ఉండాలని ఆదేశించారు. శానిటేషన్, ర్యాంపులు, తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలను ముందుగానే పరిశీలించాలని అన్నారు. పోలింగ్ రోజున ప్రతి స్థాయిలో సమన్వయం పటిష్టంగా ఉండాలని, ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి డిపిఓ కల్పన, మండల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు ఎంపిడిఓలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి

(మొదటి పేజీ తరువాయి..)

డీజీపీల, పారామిలటరీ దళాల అధిపతి ఇంటెలిజెన్సీ విభాగాల సమావేశం ఇటీవల నిర్వహించారు.ఈ సమావేశంలో వికసిత్ భారత్ (కార్పొరేట్) నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఆదేశాలు జారీచేసారని రాబోయే కాలంలో ప్రజలు పౌరసమాజం రాజకీయ పార్టీలు, సంఘాల నుండి చెలరేగే ఆందోళనలను కఠినంగా అణచివేయాలని నిర్ణయాలు తీసుకున్నారు. గత 11 సంవత్సరాలుగా ఈ మనువాదులు అమృత్ కాల్, ఆత్మనిర్భర్ భారత్, నయా భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ భారత్, వికసిత్ భారత్ అంటూ ఎల్.పీ.జీ పాలసీలకు ఆకర్షణీయమైన పేర్లు పెట్టి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు కార్పొరేట్ సంస్థల సంపద పెరుగుతూ ఉండగా ప్రభుత్వ అప్పులు పెరుగుతున్నాయి.పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని జపిస్తూ రాష్ట్రీయ స్వయం సేవక్ ఎజెండా లోని అంశాలను పాలసీలుగా, చట్టాలుగా తెచ్చి అమలు జరుపుతున్నారని విమర్శించారు. అన్ని వర్గాల మీద, అన్ని పార్టీల మీద, ప్రగతిశీల శక్తుల, ప్రజాస్వామిక వాదుల, బహుజనుల, దళితుల, ఆదివాసుల మీద దాడి తీవ్రంగా కొనసాగుతోంది. ఇటీవలి బిహార్ ఎన్నికలే ఉదాహరణ అన్నారు. ఎన్నికలలో తాము ఏ విధంగానైనా గెలువగలమని, ప్రతిపక్షాలకు ప్రజల మద్దతు ఎంత ఉన్నప్పటికి ఓడించగలమని నిరూపించారు. భారత దేశంలో ఎలక్షన్ కమీషన్, కోర్టులు సిబిఐ ఎన్ఐఏ సెబి వంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ గుప్పిట్లోకి వెళ్లాయని అన్నారు.ఈ పరిస్థితుల్లో పార్లమెంటరీ పార్టీలు ప్రజల్లోకి పోయి వీధి పోరాటాలు చేయవల్సిన పరిస్థితి వచ్చింది.బిహార్ ఎన్నికల అనంతరం శ్రమ శక్తి నీతి2025 పేరుతో నాలుగు కార్మిక కోడ్లను అమల్లోకి తెచ్చారు. చౌకగా శ్రమను దోచుకోవడం, పని గంటలు పెంచడం, చట్టబద్ధ హక్కులను రద్దు చేయడం, సంఘ నిర్మాణం మరియు సమ్మె హక్కుకు ఆటంకాలు కల్పించడం, కార్మికుల తొలగింపును యాజమాన్యపు ఇష్టానికే వదిలి వేయటం వంటి మార్పులు చేశారు. ఇది రాజ్యాంగంలోని 14,16,23 ఆర్టికల్స్ ను ఉల్లంఘిస్తుంది. ఈ విధంగా సుమారు 50 కోట్లుగా ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం మీద దాడిని తీవ్రతరం చేశారు. కేంద్ర కార్మికోద్యమాన్ని బలహీనపరిచారని విమర్శలు గుప్పించారు.ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటరీ సమావేశాల్లో అణుశక్తి వినియోగం, నియంత్రణకు సంబంధించిన అణుశక్తి బిల్ 2025 (atomic energy bill) ద్వారా అణుశక్తి ఉత్పాదనను, పంపకాన్నీ ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పబోతున్నారు.

ఆదివాసీ, దళిత, వెనకబడిన వర్గాల, అగ్రకులాలలోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందకుండ చేసేందుకు గీబిద, తిదిగిని, విదినిలిగి లను రద్దు చేసి విద్యా కమీషన్ ను (హిందూస్థాన్ ఎడ్యుకేషన్ కమీషన్) ఏర్పాటు చేయబోతు న్నారు. ఎలక్ట్రిసిటీ బిల్లును ప్రవేశ పెట్టి విద్యుత్ ను పూర్తిగా ప్రైవేటుపరం చేయబోతున్నారు.

బ్యాంకులను విలీనం చేసి వాటిని కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేయబోతున్నారు.బిజెపి ఆర్ ఎస్ ఎస్ పాలనలో ఉన్న రాష్ట్రాలలో దళితులపై దాడులు పెరిగాయని అన్నారు.కావున కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ కార్పొరేట్ తొత్తులకు అనుకూల నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టబోయే నిరసన కార్యక్రమాలలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు లాయర్లు జర్నలిస్టులు విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని జగన్ పేరిట వెలువడిన లేఖలో పేర్కొనిఉంది.

## పేద చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం నింపిన స్వేచ్ఛ

### సాయి సంస్కార్ ఫౌండేషన్, సుదర్శన ట్రస్ట్ ఉమ్మడి కృషి పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్




పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త: పేదరికం, అనాథత్వం వంటి కష్టాలు స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ, సాయి సంస్కార్ ఫౌండేషన్, సుదర్శన ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 50 మంది పేద, సెమీఆనాథ పిల్లలకు స్పోర్ట్స్ టీ షర్ట్స్, ట్రాక్ ప్యాంట్లు, షూస్ పంపిణీ చేసిన కార్యక్రమం అందించడం జరిగింది. పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ పాల్గొని వీటిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ…ఈ మహత్తర కార్యక్రమం కేవలం వస్తువుల పంపిణీ మాత్రమే కాదు, ఆ చిన్నారుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి చేసిన గొప్ప ప్రయత్నం అని, "ప్రతి బిడ్డకు ఉజ్వల భవిష్యత్తు" ప్రతి చిన్నారిలోనూ అపారమైన శక్తి, ప్రతిభ దాగి ఉందని అన్నారు. వారికి సరైన ప్రోత్సాహం, అవకాశం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు ఈ సందర్భంగా తెలియపరిచారు. తరువాత స్వేచ్ఛ సంస్థ కార్యదర్శి చల్లా కోటయ్య గారు మాట్లాడుతూ మా సంస్థల ద్వారా అందించిన ఈ స్పోర్ట్స్ మెటీరియల్ కేవలం ఒక కానుక మాత్రమే కాదు, ఇది వారి కలల వైపు వేసే మొదటి అడుగు. క్రీడలు వారిని ధైర్యంగా, ఆరోగ్యంగా, మరియు విజేతలుగా మారుస్తాయి. పేదరికం వారి ఆశలను ఆపకూడదు. ఈ పిల్లలు రేపటి భారతదేశానికి ఆశాకిరణాలు. వారి భవిష్యత్తుకు మేము చేయూతనిస్తాం అని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## రెండవ విడతలో 23 సర్పంచ్ 306 వార్డు స్థానాలు ఏకగ్రీవం

### 160 సర్పంచ్ 1380 వార్డు స్థానాలకు జరగనున్న ఎన్నికలు

### ఈనెల 14న జరగనున్న పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం

### రెండు విడతలు కలిపి మొత్తం 42 కు చేరిన ఏకగ్రీవ సర్పంచ్ స్థానాలు

ఖమ్మం, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ విడత ఫేస్ 2 లోని మొత్తం 183 గ్రామ పంచాయతీలకు గాను 23 సర్పంచ్ స్థానాలు, 306 వార్డు స్థానాలు ఏకగ్రీవలు అయ్యాయి.

రెండవ విడతలో కామేపల్లి, ఖమ్మం రూరల్, కుసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండల పరిధిలోనిమొత్తం 183 సర్పంచ్ లకు గాను 23సర్పంచ్ లు ఏకగ్రీవం కాగా మిగిలిన 160 గ్రామపంచాయతీలలో సర్పంచు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి 441 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు.

1686 వార్డులకు గాను , 306 వార్డు ఏకగ్రీవం కాగా మిగిలిన 1380 వార్డులకు ఎన్ని కలు నిర్వహించనున్నారు. వీటికి 3227 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

**ఏకగ్రీవాలు అయిన పంచాయతీలు ఇవే:**

కామేపల్లి మండలంలో ఆరు గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలంలో రెండు గ్రామాలు, కూసుమంచి మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా, ముదిగొండ మండలంలోని ఒక గ్రామ పంచాయతీ, నెలకొండపల్లి మండలంలోని మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అదే విధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా నిలిచాయి. ఈనెల 14న రెండవ విడత మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో 19 సర్పంచ్ స్థానాల్లో ఏకగ్రీవం కాక, రెండో విడత జరగనున్న ఎన్నికలలో 23 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఈ రెండు విడుదలలో మొత్తం ఏకగ్రీవాలు 42 కు చేరుకున్నాయి. మొదటి విడత ఎన్నికలు ఈనెల 11న, రెండవ విడద ఎన్నికలు ఈనెల 14న మూడవ విడత ఎన్నికలు ఈనెల 17న ఖమ్మం జిల్లాలో జరగనున్నాయి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎన్ని వార్డులు ఉన్నాయో అన్ని పోలింగ్ బూతులను ఏర్పాటు చేయనున్నారు. బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఎన్నికల సమయం తక్కువగా ఉండటంతో ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు తేరుకునే లోపే ఎన్నికలు ముగిసే అవకాశాలు ఉన్నాయి. గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అంటేనే గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. గొడవలు కక్షలు హత్యలు ఎలా చెప్పుకుంటూ పోతే రాజకీయ రణరంగం గ్రామాలలో తలపించేవి. ప్రస్తుతం అటువంటివి గ్రామాలలో ఎక్కడ కూడా కనిపించడం లేదు. శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తు న్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, కుటుంబ అభివృద్ధిని , ఆర్థిక వ్యవహారాలను ఇతర అంశాలను పరిధిలోకి తీసుకొని గొడవలకు వెళితే ప్రయోజనం ఉండగానే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదని భావించి ఓటర్లు ఓటు వేసేందుకు మాత్రమే మొగ్గు చూపేందుకు ప్రయత్నిస్తు న్నారు. గెలిచేవారు గెలుస్తూనే ఉంటారు. వాడేవారు ఓడిపోతూనే ఉంటారు. గొడవలు రాజకీయ కక్షలకు దూరి కుటుంబాన్ని చిన్నా భిన్నం కాకుండా ఉండేందుకు ముందస్తుగానే రాజకీయాలకు దూరంగా క్షేత్రస్థాయిలో ఉండేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు.

## కార్మిక హక్కుల రక్షణకు సమగ్ర పోరాటం తప్పనిసరి




.... గోదావరి ఖని, ప్రభాత వార్త:

.... సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు మెదక్ జిల్లాలో ఈనెల 7 నుంచి 9 వరకు జరగనున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా సిఐటియు ప్రతినిధుల బృందం శనివారం మెదక్‌కు వెళ్లారు... జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావుతో కలిసి తుమ్మల రాజిరెడ్డి బృందానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విలీనం చేసి, కార్మికులను యాజమాన్యం ఆధీనంలోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మెదక్ మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చెయ్యడానికి పెద్దపల్లి జిల్లా నాయకత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. తుమ్మల రాజారెడ్డి, ఎరవల్లి ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, జి.జ్యోతి, ఎన్.బిక్షపతి, యం.రామాచారి, మేదరి సారయ్య, మెండె శ్రీనివాస్, డి.కొమరయ్య, వెంకటేశ్వర్లు, వంగల శివరాం రెడ్డి, జనార్ధన్, పెద్దపల్లి శేషి, అబ్దుల్ అబిబ్ తదితరులు ఉన్నారు.

## కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటం అవసరం

గోదావరి ఖని , ప్రభాత వార్త:



.అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఎఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు టి. రత్నకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వై. మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి జి. అంజయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నో ఉద్యమాలు, త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కలిపి నాలుగు కోడ్లుగా మార్చడం కార్మిక వర్గంపై దాడి అని తీవ్రంగా విమర్శించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ-అమిషా ప్రభుత్వం పెద్ద పారిశ్రామిక వర్గాలకు అనుకూల విధానాలు అవలంబిస్తూ, కార్మిక హక్కులను తగ్గించే చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను మూసివేయడం, పెద్ద పారిశ్రామిక వేత్తలకు అప్పగించడం వల్ల లక్షలాది కుటుంబాలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని తెలిపారు. గత నెల 25 నుంచి అమల్లోకి తెచ్చిన నాలుగు కోడ్లు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే నల్లచట్టాలు" అని వారు అన్నారు. ఈ చట్టాలు కార్మికుల హక్కులను, భద్రతను, ప్రశ్నించే స్వరాన్ని పూర్తిగా అణచివేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నాలుగు కోడ్లకు వ్యతిరేకంగా శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నాలుగు కార్మిక కోడ్లను ఎత్తివేసి, 29 కార్మిక చట్టాలను మళ్లీ అమలులోకి తెచ్చేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు తప్పవు" అని రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎం. రాయమల్లు, ఎం. పోచమల్లు, జి. రాములు, సామల అనసూర్య, వెంకటలక్ష్మి, లక్ష్మి, రాజేశ్వరి, లత, కె.రాము, చంద్రగిరి శంకర్, కుర్తి లింగం, కిష్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాకాహార ర్యాలీ

మంథని ప్రభాతవార్త:

శాఖహారం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండాలని మాంస హారాన్ని వదిలేయాలని మంథని కి చెందిన మహాదేవ పిరమిడ్ ధ్యానులు గోదావరి ఖని లో శాఖ హర ర్యాలీ నిర్వహించారు. ఆదివారం గోదావరిఖనిలో నిర్వహించిన ఆత్మీయ మేగా శాఖాహార ర్యాలీలో పాల్గొ న్నారు. ధ్యాన జగత్తు, పిరమిడ్ జగత్తు అనే నినాదంతో ర్యాలీ నిర్వహిం చారు. మహదేవ్ పిరమిడ్ నిర్వాహకులు కొమురవెల్లి సునీత విజయ్ కుమార్ మాట్లాడుతూ శాకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవ పిరమిడ్ ధ్యానులు ప్రేమలత , కొమురోజు రమ్య, పుష్పలత, మనేమ్మ, రమ, రాపర్తి ఉమ, పద్మ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పెద్దపల్లి జిల్లా క్రీడాకారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పెద్దపల్లి జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు గతంలో పెద్దపల్లి జిల్లాలో నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా క్రీడాకారులు శేషి కుమార్, మనస్వి రావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.లక్ష్మణ్, డాక్టర్ వేల్పుల కుమార్ తెలిపారు. అదేవిధంగా జూనియర్ విభాగం నుంచి వై.నిఖిల్, నాగజ్యోతిలు జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరిని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు సంఘ బాధ్యులు వరల్డ్ కప్ కోచ్ ఇ.నరేష్, డాక్టర్ భూపాలపల్లి నారాయణ, డాక్టర్ వేల్పుల సురేందర్, ఎండి.షఫీ, ఉమా మహేశ్వర్, తిరుపతి రెడ్డిలు అభినందించారు.

## గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా కమిటీ ఎన్నిక

గోదావరి ఖని, ప్రభాత వార్త:





.....గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా సర్వసభ్య సమావేశం గోదావరిఖనిలోని విశ్వభారతి పాఠశాల సెమినార్ హాల్లో ఘనంగా జరిగింది. రాష్ట్ర గోపా నాయకులు ముఖ్యంగా ఈ సమావేశంలో పాల్గొని గౌడల ఐక్యత సాధించేందుకు ప్రతి ఒక్క గౌడ బిడ్డ కృషి చేయాలని కోరడం , గౌడ హాస్టల్స్ విద్యార్థుల మేలుకోసం ప్రత్యేక జీవిత విధానం అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా గోపా కమిటీ ఎన్నికలను నిర్వహించి నియామకాలు పూర్తిచేశారు. మండల అధ్యక్షులుగా మంద రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బంధారపు యాదగిరి గౌడ్, కోశాధికారిగా కొక్కిస దేవేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వీరగోని శ్రీనివాస్ గౌడ్, అడ్డగుంట రాజేందర్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, మేడగొని రాజమోళి గౌడ్, గాదర్ల కొమురయ్య గౌడ్, పెరుమాళ్ళ శ్రీనివాస్ గూడ్ల పేర్లు గుర్తింపు పొందినవిగా ఉన్నాయి. కార్యనిర్వాహక కార్యదర్శులుగా మాచిడి మహేందర్ గౌడ్, ముక్క రాజయ్య గౌడ్, దాసరి రఘు గౌడ్, సేకుర్తి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి నారాయణ గౌడ్లు నియమితులు. కార్యవర్గ సభ్యులుగా గాబైరగోని రవీందర్ గౌడ్, పైడిపల్లి అశోక్ గౌడ్, పూదరి దత్త గౌడ్, కెక్కెర్ల ప్రశాంత్ గౌడ్ తదితరులు ఎంపిక అయ్యారు. గౌరవ సలహాదారులుగా మెరుగు శంకర్ గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్ నియమితులు. ఎన్నికల అధికారి గా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అమరగాని నర్సయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపెల్లి ఇంచార్జి బత్తిని సత్యనారాయణ గౌడ్, కోశాధికారి పరకాల మురళి గౌడ్ తదితరులు పర్యవేక్షణ నిర్వహించారు. ఈ కొత్త కమిటీ గౌడల సమస్యల పరిష్కారం, ఐక్యతకు శక్తివంతమైన ముందడుగు అని భావిస్తున్నారు.

## కోదండ రామాలయంలో భక్తి శోభ

గోదావరి ఖని, ప్రభాత వార్త: ...



. రామగుండం కోదండరామాలయంలో శనివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయం పరిసరాలు భక్తి ఘోషలతో మార్మోగాయి. పూజల అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు పూలదండ, శాలువాతో ఘన సన్మానం చేశారు. స్వామివారి తీర్థప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ అధ్యక్షుడు గుమ్మడి కుమారస్వామి, నాయకులు దీటి బాలరాజు, మహంకాళి స్వామి, ఎండీ ముస్తఫా, కోదండరామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి సన్నీ భాయ్, జిల్లా సోషల్ మీడియా నాయకులు ధూళికట్ట సతీష్, రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, ఎన్ ఎస్ యూ ఐ రామగుండం అధ్యక్షులు దాసరి విజయ్, నాయకులు నేరెళ్ల రమేష్ గౌడ్, నాయకురాళ్లు సమ్మెట స్వప్న, తూమ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.




## స్టూలు గుర్తుకు ఓటెద్దాం.. విద్యావంతున్ని గెలిపిద్దాం

బయ్యారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నత చదువులు చదివి వార్డు పోరులో నేనుసైతం అంటూ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన 4వ వార్డు బరిలో రచ్చ చంద్రమౌళి నిలిచారు. కేవలం పదవుల కోసమే పోటీ చేయడం లేదని, గ్రామ, వార్డు సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండాగా గ్రామపంచాయతి నుండి వార్డులకు వచ్చే నిధులలో ప్రతి రూపాయని నిజాయితీగా పక్కాగా ప్రజల అవసరాలకు ఖర్చు చేయించడమే తన ధ్యేయంగా అవినీతికి తావులేకుండా వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామి ఇస్తున్నానన్నారు. ఆధునిక ఆలోచనలతో, సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన నన్ను ఆదరించి 4వ వార్డు ఓటరు ఆశయాలు తమ అమూల్యమైన ఓటును స్టూలు గుర్తుకు వేసి గెలిపించి ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని రచ్చ రాజమౌళి అన్నారు.

## అవకాశం ఇవ్వండి.. 6వ వార్డును అభివృద్ధి చేస్తా

బయ్యారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన 6వ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న తిరుమల స్వర్ణలతకు మీ అమూల్యమైన ఓటు స్టూలు గుర్తుకు వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తిరుమల స్వర్ణలత కోరారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ 6వ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి వార్డు మెంబర్‌గా అవకాశం ఇవ్వాలని కోరారు. డ్రైనేజీ వ్యవస్థతో పాటు రోడ్లు, పరిశుభ్రత, వీదిలైట్లతో పాటు అభివృద్ధికి పాటుపడుతానన్నారు. 6వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి వార్డు మెంబర్‌గా విజయం సాదించే దిశగా సహకరించాలని కోరారు. తనకు సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధి బాటలో నడిపిద్దాం

బయ్యారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని పెద్దినేని శాంత(బేబి) 14వ వార్డు అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానన్నారు. బయ్యారం మండలకేంద్రంతో పాటు కట్టుగూడెం గ్రామంలో 14వ వార్డు విస్తరించి ఉన్నందున గ్రామాల్లో అభివృద్ధి జరుగాలంటే అందరు కలసికట్టుగా గ్యాస్‌పొయ్యి గుర్తుపై ఓటు వేసి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.

## ముగిసిన రెండవ విడుత నామినేషన్ల పర్వం

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో రెండవ విడుత నామినేషన్ల పర్వం ముగిసింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 169సర్పంచ్ స్థానాలకు నామినేషన్‌లు దాఖలు కాగా 1411మంది వార్డు సభ్యులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు.

## అనారోగ్యంతో న్యాయవాది మృతి

గార్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

గార్ల పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన కందుకూరి లక్ష్మణ్(35) అనే యువ న్యాయవాది అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడు లక్ష్మణ్ చిన్ననాటి నుండి చదువుపట్ల ఆసక్తితో డిగ్రీ, ఎల్ఎల్‌బి చదువుకొని న్యాయవాదిగా పనిచేస్తున్నాడని, మృతునికి బార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. లక్ష్మణ్ మృతదేహంపై న్యాయవాదులు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. లక్ష్మణ్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.




## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో సత్తాచాటిన ఆదర్శ విద్యార్థులు

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు వివిధ విభాగాల్లో సత్తా చాటి విజేతలుగా నిలిచారు. సైన్స్ సెమినార్ లో సృజన అనే విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. సీనియర్ కేటగిరీలో అస్వద్, అబ్దుల్ రెహన్ అనే విద్యార్థులు నీటి సంరక్షణ, నిర్వాహణపై వాటర్ వైస్ ఫ్యూచర్ బ్రైట్ అనే వినూత్న ఆలోచనతో



రూపొందించిన ప్రాజెక్ట్ ద్వితీయ బహుమతి సాధించింది. జూనియర్ కేటగిరీలో గ్రీష్మవేద, జస్మిత ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగంలో రూపొందించిన ఆటో డ్రైన్ గేట్ ప్రాజెక్ట్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. సాంస్కృతిక విభాగంలో గ్రూప్ డ్యాన్స్ ప్రథమ బహుమతి, సోలో సింగింగ్ నవ్య మొదటి బహుమతి సాధించారు. జిల్లా స్థాయి స్కిట్ లో పర్యావరణ పరిరక్షణపై ఇచ్చిన ప్రదర్శన సైతం మొదటి స్థానం సాధించి అందరిని ఆలోచింపజేసింది. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో అన్ని విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను, గైడ్ టీచర్లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.

## కొండంపేట 8 వ వార్డు అభ్యర్థిపై ఎన్నికల అధికారులకు పిర్యాదు

మల్హార్ రావు, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని కొండంపేట గ్రామపంచాయతీ 8 వ వార్డు సభ్యుల నామినేషన్ లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.నామినేషన్ ల పై అభ్యంతరాల స్వీకరణ ఉండగా 8 వ వార్డు తరుపున నామినేషన్ వేసిన నేరెళ్ళ అశోక్ తన ప్రత్యర్థి ఎట్టవేన శరత్ పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ రిటర్నింగ్ అధికారులకి పిర్యాదు చేశాడు. శరత్ అనే వ్యక్తి కి మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ లో తన కుటుంబ సభ్యులతో పాటు ఓటర్ గా నమోదు అయ్యాడని ,రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో కొండంపేట లో ఉన్న ఓటర్ లిస్ట్ లో పేరు ను ఆధారంగా చేసుకొని నామినేషన్ వేశాడని ఇది చెల్లుబాటు కాదు అని రిటర్నింగ్ ఆఫీసర్ కి పిర్యాదు చేశారు..పిర్యాదు సేకరించిన అధికారులు విచారణ చేపట్టారు. అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో అనే విషయం పై సందిగ్ధం ఏర్పడింది. రెండు గ్రామ పంచాయతీల్లో పేరు ఉన్న వ్యక్తి పోటీకి అనర్హుడు అని గతంలో న్యాయస్థానాల తీర్పులు ఉన్న నేపథ్యంలో అధికారుల నిర్ణయం పై ఉత్కంఠ నెలకొంది.

## చెడు వ్యాసనాలకు యువత దూరంగా ఉండాలి

### కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



కాటారం గ్రామానికి చెందిన చీర్ల రాజబాపు తండ్రి పోసిరెడ్డి జ్ఞాపకార్థకంగా క్యారం బోర్డును గ్రామపంచాయతీలోని 1వ వార్డ్ యువతి, యువకుల కోసం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్బంగా మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముందుగా చీర్ల రాజబాపు కుటుంబ సభ్యులను అభినందిస్తూ, యువత ఆల్కహాల్, గంజాయిలకు అలవాటు పడి ఉజ్వల భవిషత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. అలాగే యువత క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడలల్లో రాణించాలని యువతకు సూచన చేశారు.ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, చీర్ల రాజబాపు, మద్ది సూర్యనారాయణ, గడ్డం కొమురయ్య యాదవ్, పున్నం రమేష్, చిలువెరీ రూపేష్, కోడెల సాయికిరణ్, 1వ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేను సమ్మక్క కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ నవరాం నాయక్

మహాముత్తారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ఇటీవల బోర్లగూడెంలో అనారోగ్య కారణాలతో చనిపోయిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చేను సమ్మక్క కుటుంబాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనుబాబు ఆద్వర్యంలో అన్ని విధాల ఆదుకుంటామని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అయిన మాలోత్ నవరాం నాయక్ అన్నారు.. ఈ సందర్భంగా డిసిసి సభ్యులు తూటి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకుడు సదాటి సుగుణాకర్ రావులతో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ బోర్లగూడెం గ్రామం సోషల్ మీడియా ఇంచార్జ్ చిన్నపెల్ల రాకేష్, సమ్మక్క మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోట అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వావిళ్ళ పాపయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సాంభశివరెడ్డి, సీనియర్ నాయకులు పర్షవేణ సమ్మయ్య, యూత్ నాయకుడు పులియాల సంజీవ్, ఎస్సీ సెల్ నాయకుడు సకినాల రవి, గుండాల మహెందర్, మోడెం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నారంవారిగూడెంలో మెచ్చా పర్యటన

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం మండలంలో నారంవారిగూడెంలో పర్యటించారు. గ్రామంలో కొద్దిరోజుల కిందట జరిగిన దాడిలో గాయపడి వైద్యం చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మంగా వెంకటేశ్వరరావుని, మంగా గణేష్లను మెచ్చా పరామర్శించి ఆరోగ్య పరిస్తితిని అడిగి తెలుసుకున్నారు. మెచ్చాతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పూత, కాత లేని పామాయిల్ తోటను తొలగించిన రైతు

### సందర్శించిన ఆయిల్ఫాం గ్రోవర్స్ సొసైటీ నాయకులు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

5 సంవత్సరాలు అయినా పూత కాత లేని 5.5 ఎకరాల పామాయిల్ క్షేత్రాన్ని మండలంలోని వినాయకపురం కు చెందిన రామదేను దుర్గాప్రసాద్ తొలగించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆయిల్ ఫాం గ్రోయర్స్ సొసైటీ బాధ్యులు తుంబూరు మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, చక్రధర్ రెడ్డి, చెలికాని వెంకట్ లు ఆదివారం తొలగించిన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతు రామదేను దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ తొలగించిన తోట కంటే ముందు మరో 5 ఎకరాలు సాగు చేస్తున్నాను ఎకరానికి రమారమి 10 టన్నులు పైనే దిగుబడి వస్తుంది. ఆ క్రమంలో నా మామిడి తోటను పరిశీలించడానికి వచ్చిన నాటి ౘెర్మన్, స్థానిక అధికారులు అత్యధిక దిగుబడి తీస్తున్నారని నన్ను అభినందించి మామిడి తోట తీసి పామాయిల్ వేయాల్సిందిగా ప్రోత్సహించారు. వారి సలహా మేరకు 2019 2020లో 5.5 ఎకరాల్లో ఉన్న మామిడి తీసి ఆయిల్ఫెడ్ వారు ఇచ్చిన మొక్కలను నాటాను. క్షేత్ర స్థాయి సిబ్బంది, ఉద్యాన అధికారుల సిపార్స్ మేరకు యాజమాన్యం నిర్వహిస్తున్నాను. మొక్కలు నాటిన మూడో సంవత్సరం నుండి పూత రావడంలేదని అనుమానం మొద్కలెంది. క్షేత్రస్థాయి సిబ్బంది సలహాలు పాటిస్తూనే ఉన్నాను. గతేడాది స్థానిక అధికారి ఒకరు చూసి కాయని మొక్కలు తొలగించమని చెప్తే అలానే చేసాను. మిగతా తోట అలానే ఉంది. ఆరు సంవత్సరాలు గా సాగు చేస్తున్నా కాత రావడం లేదని మొత్తం తొలగించాలి అనుకున్నానని" వాపోయాడు. ఈ ఆరు సంవత్సరాల నేను పెట్టిన పెట్టుబడి నష్టపోయినా భవిష్యత్తులో ౘనెనా గెలలు వస్తాయనే ఆశ కోల్పోయి ప్రత్యామ్నాయ పంట సాగు చేయడానికి చూస్తున్నానని అన్నారు. విషయం తెలుసుకున్న రైతులు తోటను సందర్శించి విలేకర్లు తో మాట్లాడారు. ఈ రైతులకు ఇది కాకుండా 15 ఏళ్ల వయస్సు కలిగిన తోటలు ఉన్నాయి. ఈ ప్రాంత రైతులకు ఆయిల్ పామ్ సాగు పై విశేష అనుభవం ఉంది. ఏళ్ల పాటు చూసి, కాపు రాక విసుగు చెంది తొలగిస్తున్నారు. ఈ తోటలో మొక్కలు అసలు క్రాసింగ్ విత్తనాలు కానే కాదు. పూర్తి గా నాసిరకం, స్థానిక తోటలలో గింజలు ప్యాకెట్లలో పెంచిన బాపతులా ఉన్నాయి. భాదిత రైతుల తోటల పరిశీలనకు వెళ్లిన మా బృందానికి పెద్ద సంఖ్యలో రైతుల తమ తోటలు చుడాలని విన్నపాలు రావడంతో స్థానిక ఎన్నికల తరువాత ఈ గ్రామంలో రెండు రోజుల పాటు తోటల పరిశీలన కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ఆయిల్ ఫెడ్ ఎండీ, జీఎం ల తోపాటు హార్టికల్చర్, అగ్రికల్చర్ కమీషనర్ ల ద్రుష్టి కి మరో మారు సమస్య ను తీసుకొని పోవాలని నిర్ణయం తీసుకొన్నామని రైతులకు న్యాయం జరిగే వరకూ విశ్రమించేదిలేదని రైతు సంఘ నాయకులు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

### ఎన్నికల ప్రచారంలో వగ్గెల పూజ

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ కోరారు. ఆదివారం మండలంలోని వినాయకపురం గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం జరిపారు. సర్పంచ్ అభ్యర్థిని కొవ్వాసి దీవెనకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో కన్నమ్మ, తుంపటి రమేష్, టిడిపి సీనియర్ నాయకులు బ్రహ్మేంద్రరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామస్తుల అభిమానాన్ని చూరగొంటున్న కాకర్ల పల్లె సర్పంచ్ అభ్యర్థి

మంథని ప్రభాతవార్త;

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారు విభిన్న రీతిలో ప్రచారాలు చేస్తూ అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు. మండలంలోని కాకర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెండ రాజయ్య తనదైన రీతిలో ప్రచారాన్ని చేసుకుంటున్నారు. రాజయ్య స్వతహాగా గ్రామంలో వంటలు చేస్తూ అందరికీ సహాయకారిగా ఉంటున్నాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో జరుగుతున్న ఒక కార్యక్రమంలో ఆయన స్వయంగా అందరికీ వంట చేయడంతో ఆయన ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. గ్రామంలో ఏ శుభకార్యం జరిగిన రాజయ్య చేతి వంట నీ అందరూ తింటారు .అందరికీ ఆయన ఉచితంగా వంట చేసి పెట్టడం పట్ల ఆయన పైన గ్రామస్తులకు ప్రత్యేక అభిమానం ఉంది. దీనిలో భాగంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మెండ రాజయ్య కు గ్రామస్తులు అండగా నిలిచి మద్దతును ప్రకటించారు.

# దుగ్గొండిలో 91మంది

## అభ్యర్థుల బరిలో నిలిచారు

దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త



దుగ్గొండి మండలంలోని 34 గ్రామ పంచాయితీలకుగాను వివిధ పార్టీల నుండి 91మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఆదివారం సర్పంచ్ అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు సర్పంచ్‌లు ఉపసంహరించుకోగా 91మంది అభ్యర్థులు పంచాయితీ ఎన్నికల పోటీలో నిలిచారు. వార్డు నెంబర్లకు 570మంది బరిలో నిలువగా ఈనెల 14వ తేదీన వారి భవితవ్యం తెలనుంది. నారాయణతండ గ్రామ పంచాయితీకి అజ్మీర నిర్మల ఏకగ్రీవంగా ఎనుకున్నారు. 8 వార్డునెంబర్లు ఏకగ్రీవంగా ఎనుకున్నారు. కాగా దుగ్గొండిలో వార్డునెంబర్ ఏకగ్రీవం 1 తొగర్రాయిలో 9 వార్డు, కేశవపురం 2 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. కేశవపురంలో 1వ వార్డు గుడిమహేశ్వరంలో 1, 2, 3, 4 వార్డులు చంద్రయ్యపల్లిలో 3 అయ్యాయి అన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం ఉమ్మడి పాపయ్య పేట ధర్మ తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య బాలు కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ భార్య మంగమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తండాకు చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, గ్రామ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య, మండల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్గశిర ఆరుద్ర రుద్రాభిషేకం

నెక్కొండ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా రుద్రాభిషేకాలు జరిగాయి. సంవత్సరంలో పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వదినంతో సమానమైన మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు బి.వి.ఎన్.శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కూడా అధిక సంఖ్యలో హాజరై పంచామృత అభిషేకాలు చేశారు. శివ భక్తుల శివనామ స్మరణతో ఆలయం కిటకిటలాడింది. బ్రహ్మ విష్ణు సంవాదంలో పరమశివుడు స్తంభ రూపంలోకి మార్గశిర ఆరుద్ర నక్షత్రం రోజున నిరాకారుడిగా అదృశ్యమై మహాశివరాత్రి పర్వదినాన లింగ రూపంలో దర్శనమిచ్చారని, అందుకే మహాశివరాత్రి పర్వదినంతోపాటు మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం విశేష ఫలితాలను ఇస్తూ భక్తులు శివుని అనుగ్రహం పొందేందుకు దోహదం చేస్తుందని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి అన్నారు. ఈ రోజున రుద్రాభిషేకాల్లో పాల్గొన్న భక్తులకు ఈతి బాధలు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర సేవాసమితి ప్రతినిధులు భూపతి వీరన్న, రాములు, కిషన్, గోపీనాథ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో ఓటు మన ఆయుధం వేదిక ద్వారా గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు గ్రామ పౌరులే అని వారి ఆస్తులను అమ్ముకుని అప్పులు చేసి ఓటర్లకు ప్రలోభాలు అందించి ఇబ్బందుల పాలు అవుతారని గెలిచిన అభ్యర్థి సైతం అభివృద్ధి చేయలేక అవస్థల పాలు అవుతారని అందుకే గ్రామ ప్రజలంతా ప్రలోభరహితంగా ఓట్లు వేసి గ్రామ అభివృద్ధి కోసం పాటు పడే వారిని గెలిపించాలని కోరారు. ఓటు మన ఆయుధం వేదిక ద్వారా చేస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా నేడు గ్రామంలోని నాలుగు కూడళ్లలో కరపత్రాలు, డోరు పోస్టర్లు, గోడ పత్రికలు అలాగే ఓటర్ మరియు అభ్యర్థుల ఉమ్మడి ప్రమాణ పత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి విశిష్ట స్పందన వస్తుందని ప్రలోభరహిత ఓటింగ్ చేయడానికి 200కి పైగా ఓటర్లు తమ పేరు నమోదు చేసుకున్నారని, ఎన్నికల నాటికి ఈ సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో చెంచల లక్ష్మీనారాయణ, షేక్ జానీమియా, కల్లూరి రమేష్, వడ్లకొండ కుమారస్వామి, బానోత్ మల్లయ్య, కూన కుమారస్వామి, లింగబత్తుల యాకస్వామి, కెల్లపు శంకరయ్య, కెల్లపు విష్ణుమూర్తి, చేపూరి ప్రశాంత్, కత్తాల వెంకటేశ్వర్ రావు, తక్కెలపల్లి వెంకటేశ్వర్ రావు, బండి సాంబరాజు, సముద్రాల మహేందర్, లింక అశోక్ పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడి సోమన్న డిమాండ్ చేశారు. ఆదివారం నర్సంపేట ఏఐకెఎంఎస్ కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటన చేస్తూ దేశంలో చిన్న సన్న కారు రైతులను నాశనం చేయుటకు కొత్తగా 2025 విత్తన చట్టాన్ని తెచ్చి దేశ విత్తన సార్వభౌమత్వాన్ని బహుళజాతి సంస్థలు దేశీయ గుత్తాధిపతులకు అప్పగించాలని, విత్తన బిల్లులో రైతుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమే, బహుళ జాతి సంస్థలే విత్తన ధరలను నిర్ణయించడం రైతులను పీడించి, దోచుకోవడానికి అవసరమైన నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయి అని సోమయ్య అన్నారు.

# తేజావత్ తండాలో దొంగతనం

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన సంఘటన మండలంలోని అక్కల్చెడ గ్రామ శివారు తేజావత్ తండాలో ఆదివారం నెలకొంది. తండాకు చెందిన చక్రు కుటుంబం వ్యవసాయ పనులకు వెళ్లారని స్థానికులు తెలిపారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి తాళం పగలగొట్టి ఉందన్నారు. ఇంట్లో బీరువాలో ఉన్న 20 తులాల వెండి పట్టీలు ఒక తులం బంగారం కమ్మలు ఎత్తుకెళ్లారన్నారు. కాగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# సమిష్టి కృషికి దక్కిన ఫలితం

## -స్వచ్ఛ విద్యాలయాలుగా కేజీబీవి, అమృతండ పాఠశాల

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



తరగతి గదుల్లో కేవలం పాఠాలు బోధించడానికే పరితం కాకుండా ఆ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో సమన్వయం అవుతూ ఓ వైపు పారిశుద్ధ్య నిర్మూలన, మరో వైపు స్వచ్ఛధనం పరిశుభ్రతను పాటించడంతో మండలంలోని కస్తూరిబా గాంధీ, బాలికల గురుకులం అమృతండ ప్రాథమిక పాఠశాలలు జిల్లాలోనే ఆదర్శంగా నిలిచి స్వచ్ఛ విద్యాలయాలుగా రాష్ట్ర స్థాయికి అవార్డుకు ఎంపికైయ్యాయి. కాగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం రేటింగ్ ఇచ్చి ప్రోత్సహాలు అందిస్తుంది. ఇందులో భాగంగా అటు గురుకులం, ఇటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చదువులతో పాటు పాఠశాలల ఆదర్శంపై దృష్టి పెట్టారు. పారిశుద్ధ్యాన్ని నిర్మూలించడం, మొక్కలు నాటి పెంచడం, మరుగుదొడ్ల వినియోగం, స్వచ్ఛమైన త్రాగునీరు, చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్ర ఆరోగ్యకరమైన అలవాట్లను విద్యార్థులకు నేర్పించారు. ప్రస్తుతం ఈ పాఠశాలల ప్రాంతం అంతా పర్యావరణానికి మారు పేరుగా నిలిచాయి. కాగా జిల్లా విద్యాశాఖ జిల్లాలో 8 స్వచ్ఛ పాఠశాలలను గుర్తించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేసింది. ఇందులో కేజీబీవీ, అమృతండ పాఠశాల ఉండడంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషించి హర్షం వ్యక్తం చేశారు.



-వీటిని ఆదర్శంగా తీసుకోవాలి: ఎంఈఓ సరళ

స్వచ్ఛ విద్యాలయాలుగా రాష్ట్రస్థాయికి ఎంపికైనా కేజీబీవి ప్రిన్సిపల్ మిట్టపల్లి జ్యోతి, పాఠశాల హెచ్ఎం బానోతు వెంకన్నతో పాటు ఉపాధ్యాయులను ఎంఈఓ భైర సరళ అభినందించారు. వీటిని మండలంలోని ఇతర పాఠశాలలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# అచ్చుతాపురంలో ఎన్నికల అవగాహన కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ అఖిల మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది కాగా ప్రతి ఓటరు తమ ఓటును బాధ్యతతో వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో అమల్లో ఉండే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి స్పష్టంగా వివరించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడితే తీసుకునే చట్టపరమైన చర్యలను కూడా తెలియజేశారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం తీసుకోవడం లేదా ఇవ్వడం చట్టవిరుద్ధమని, ఓటరు ఏ ఒత్తిడికి లోనవకుండా స్వేచ్ఛగా, భయంలేకుండా ఓటు వేయాలని, రాజకీయ నాయకుల నుండి అసత్య వాగ్దానాలు, ప్రజలను ప్రలోభపెట్టే చర్యలు చట్టవిరుద్ధమని, ఎవరైనా అక్రమ రవాణా, మద్యం పంపిణీ, డబ్బు పంపకం లేదా బెదిరింపులు చేస్తున్నట్లు గమనిస్తే వెంటనే 100 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులు, వార్డ్ నెంబర్లు గా నామినేషన్ వేసిన సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి కుటుంబ సభ్యుడనవుతా

## పాలంపేట గ్రామ అభివృద్ధి నా ధ్యేయం

### పాలంపేట గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చల్లగొండ రాజు





**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** నన్ను ఆదరించి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే మీ కుటుంబాలలో నేనొక సభ్యుడన వుతానని పాలంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చల్లగొండ రాజు అన్నారు. ఆదివారం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో తమ జిల్లా నాయకుడు మల్కా రమేష్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులు కూడా గ్రామానికి తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ పాలంపేట గ్రామంలో వాడవాడల సీసీ రోడ్లు, మిషన్ భగీరథ మంచినీటి సరఫరా, ప్రాథమిక వ్యవసాయ కేంద్ర భవనం, రైతు వేదిక, అటవీ శాఖ భవనం, తదితర అభివృద్ధి పనులను బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే చేసుకున్నామని రాజు తెలిపారు. మన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయానికి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే యునెస్కో గుర్తింపు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేవాలయానికి నిధులు ఇవ్వకుండా మొండి వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. నేను గత మూడేళ్లుగా గ్రామ ప్రజల మధ్యలో ఉంటూ సాధక బాధకాలలో కుటుంబసభ్యుడిగా ఉంటూ కడు బీద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని రాజు పేర్కొన్నారు. ఇకముందు కూడా ప్రజా సమస్యల కోసం పోరాడుతూ అధిక నిధులు తీసుకురావడంలో ముందుంటానని తెలిపారు. పాలంపేట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా నని నన్ను గెలిపిస్తే అంచనాలకు మించి అభివృద్ధి చేసి చూపిస్తానని సవాల్ చేశారు. గ్రామంలో ఎక్కువగా కోతుల బెడద ఉందని వాటి నిర్మూలనకు కృషి చేస్తానని అలాగే సైడ్ కాలువల నిర్మాణం, గ్రంథాలయం, క్రీడా ప్రాంగణం, కుల సంఘాల కోసం కమ్యూనిటీ హాల్స్, రామప్ప దేవాలయం నుండి పాలంపేట మెయిన్ రోడ్ కు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, అంగనవాడి భవనాలు, వీటన్నింటిని తప్పనిసరిగా నెరవేరుస్తానని రాజు హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలకు దేవాలయాలకు తన వంతు సహకారం అందిస్తానని ప్రజాసేవే పరమావధిగా పని చేస్తానని నాకు మీ ఆశీస్సులతోపాటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నవించుకున్నారు.

# ఘనంగా బ్రహ్మ దేవ్ శర్మ ఐఏఎస్ 10 వర్ధంతి

## ఘన నివాళులర్పించిన గొండ్వాన సంక్షేమ పరిషత్...



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** భూమికి అడవికి ఆదివాసులకు వారధిగా నిలబడ్డా బ్రహ్మదేవ శర్మ ఐ ఏ ఎస్ 10వ వర్ధంతి సభ గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన ఈ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,కొమరం భీం కాలనీ ఆదివాసులు బీడీ శర్మకు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసుల ఆత్మబంధువు,ఆదివాసి హక్కుల గొంతుక బీడి శర్మ అని పూనెం సాయి అన్నారు.బీడీ శర్మ ఆదివాసుల పక్షాన సుదీర్ఘ పోరాటం చేశారని,ఆదివాసుల స్వయంపాలన కోసం నాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఆదివాసుల ఆత్మ బంధువును కోల్పోవడం బాధాకరమని అన్నారు.మొట్టమొదటి వచ్చి ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పనిచేసే ఒక రూపాయి జీతం తీసుకున్న గొప్ప వ్యక్తి అన్నారు.ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసే క్రమంలో ఎన్నో దాడులు ఎదుర్కొన్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసులపై దమనకాండ కొనసాగిస్తూ ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అమాయకపు ఆదివాసులను ఈ ప్రభుత్వం నయవంచన చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి తీరని అన్యాయం చేసిందని అన్నారు. కొన్ని ఏజెన్సీ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో లంబాడి వర్గానికి చెందిన అభ్యర్థులకు సర్పంచ్ పోటీ చెపిస్తున్నారని,ఎలా అవకాశాలు కల్పిస్తుందని దీని ఆదివాసి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఏ పార్టీ అయితే లంబాడి వర్గానికి చెందిన వ్యక్తులకు అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం ఇచ్చిందో ఆ పార్టీల్ని ఏజెన్సీ గ్రామాల నుండి బహిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య,రాజేష్ గోపి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చాపూర్ అభివృద్ధి నా ప్రధాన కర్తవ్యం

## కాంగ్రెస్ బలపరిచిన పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి జంపాల ప్రభాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మచ్చాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే నా ముందున్న కర్తవ్యం అని పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జంపాల ప్రభాకర్ అన్నారు.ఆదివారం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ సాగునీటి కోసం ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి సీతక్క చొరవతో మచ్చాపురానికి వ్యవసాయానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. మంత్రి సీతక్క అండదండలతో పెండింగ్లో ఉన్న పెన్షన్లు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు. సిసి రహదారులు సెంట్రల్ లైటింగ్ అప్ అప్డేటింగ్. సైడ్ డ్రెయిన్ నిర్మాణాలు పూర్తి చేస్తానని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, వంటి ప్రజ ప్రయోజన కార్యక్రమాలను ప్రభుత్వం విరాటంకంగా కొనసాగిస్తుందని భవిష్యత్తులో మరిన్ని ప్రజాకర్షణ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టబోతుందని అన్నారు.ఇంకా పట్టాలు కాని వారి భూములను పట్టా చేసేందుకు అక్క సుముఖంగా ఉన్నారని సీతక్క చొరవతో పట్టాల కార్యక్రమం పూర్తవుతుందని అన్నారు. ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని అభివృద్ధి అంటే మచ్చాపురంలో ఎలా ఉంటుందో చూపించేందుకు సర్వం సిద్ధంగా ఉన్నానని ఈసారి ఓటు వేసి గెలిపించాలని ప్రాధేయపడ్డారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

## వాంకుడోత్ రాజు,సర్పంచ్ అభ్యర్థి.

### గోవిందరావుపేట ప్రభాతవార్త.

బాలాజీ నగర్ గ్రామపంచాయతీ స్వతంత్ర అభ్యర్థి వాంకుడోత్ రాజు గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని ప్రచారంలో గ్రామ ప్రజలును కోరారు. ఆదివారం నాడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విస్తృత ప్రచారంలో భాగంగా రాజు ప్రజలతో మాట్లాడినారు.గ్రామంలో ఇప్పటి వరకు పూర్తి కాకుండా ఉన్న అంతర్గత రహదారులను,సిసి నిర్మాణాలుగా మార్చుతానని, తంగెళ్ల కుంట పోయే దారిలో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు.దీనితో రైతుల సమస్యలు తీరుతాయన్న ఆశాభావాన్ని రాజు వ్యక్తం చేశారు.దాంతోపాటు వీధిలైట్లు, అర్హులైన వారికి పింఛన్లు, ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చినారు

# గ్రామపంచాయతీకి పూర్వ వైభవం సిపిఎంతోనే సాధ్యం

## సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామపంచాయతీకి పూర్వ వైభవం సిపిఎం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామం పరిధిలో స్థానిక సంస్థల సర్పంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవేంద్ర ప్రజలతో మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పంచాయితీ కార్యాలయం అభివృద్ధి వ్యవస్థ అన్ని రంగాలలో కుంటుబడిపోయిందని అన్నారు. గత 25 సంవత్సరాలు సిపిఎం పాలనలో సాగిన అభివృద్ధి గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పది సంవత్సరాలు వెనక్కి పోయిందన్నది ప్రజలు గుర్తించిన వాస్తవమని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పంచాయతీని ప్రగతి పదంలో తీసుకుపోయే సత్తా సిపిఎం పార్టీకే ఉందని అన్నారు.

# ములుగు వార్త

# మండల కేంద్రంలో పోటీకి బిజెపి వార్డు సభ్యులు

### వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవార్త :









స్థానిక సంస్థల ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలవుతుండగా రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను వేగవంతం చేస్తున్నాయి. ఈ క్రమంలో వెంకటాపూర్ గ్రామపంచాయతీ వివిధ వార్డుల్లో బీజేపీ పార్టీ నుంచి యువ అభ్యర్థులు వార్డు పోటీలోకి దిగడం ప్రస్తుత రాజకీయ వాతా వరణంలో చర్చనీయాంశమైంది. మార్పు, అభివృద్ధి, పారదర్శక తఈ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని యువత ముందుకు రావడం గమనార్హం.వార్డుల్లో ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లోపాలు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు, వెలుతురు సదుపాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు చేరువ కావాలని అభ్యర్థులు చెబుతున్నారు. వాటి పరిష్కారానికై కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు.బిజెపి యువత బరిలోకి దిగడంతో వార్డు స్థాయి రాజకీయాల్లో కొత్త ఉత్సాహం తిరిగి కనిపిస్తోంది. అయితే ఈసారి యువతా సోషల్ మీడియా ప్రచారంతో యువ అభ్యర్థులు ప్రతి ఇంటికీ చేరుతున్నారు. బీజేపీ యువ అభ్యర్థుల ప్రవేశం ఇతర పార్టీల వ్యూహాలను ప్రభావితం చేస్తోంది. వార్డు స్థాయిలో చిన్న చిన్న సమస్యలు పెద్ద ఇబ్బందులు సృష్టిస్తున్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం కోసం తాము పోటీ చేస్తున్నామని బీజేపీ అభ్యర్థులు చెబుతున్నారు. ప్రజలకు చేరువగా ఉండే నాయకులే కావాలని ఓటర్లు కోరుకుంటున్న నేపథ్యంలో యువత ప్రవేశం ఆశాజనకంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో బిజెపి యువత మార్పు కోసం బరిలోకి రావడం స్థానిక ఎన్నికల్లో కొత్త శకానికి నాంది కావొచ్చు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### ప్రభాతవార్త ఏటూరు నాగారం డిసెంబర్ 7:

స్థానిక జడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో 199293 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా చాలాకాలం తర్వాత ఒకే చోట అందరూ కలుసుకోవడంతో ఆప్యాయత పలకరింపులతో చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. చదువుకున్న పాఠశాలను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తుకు తెచ్చుకుంటూ సందడి చేశారు. అనంతరం ఆయావృత్తుల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన వారు వారి వివరాలను తెలుపుతూ కుటుంబ సభ్యుల వివరాలు తెలుపుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దిగ్విజయం చేసిన తోటి మిత్రులు సప్పిడి రాము, తుమ్మ సంజీవరెడ్డి, ఎల్ ఎస్ గౌడ్, యుగేందర్, కిరణ్, సాంబయ్య, లకు తోటి మిత్ర బృందం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రపంచీకరణ పేరుతో జరిగే విధ్వంసాన్ని ఆపాలి

**తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఆనంద చారి**

**భువనగిరి రూరల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త :**

ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ ల పేరుతో మానవ సంబంధాల మధ్య జరిగే విద్వేషాలను నిరోధించుటకు తెలంగాణ సాహితీ సంస్థ కృషి చేయాలని సంస్థ రాష్ట్ర కార్యదర్శి కె ఆనందాచారి కోరారు. ఆదివారం భువనగిరి పట్టణ శివారులోని తెలంగాణ హోటల్ లో నిర్వహించిన జిల్లా తెలంగాణ సాహితీ సంస్థ ఆవిర్భావ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు.నేటి పాలకులు దేశంలో ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ పేరుతో మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు, ఆహార పదార్థాలను మార్చివేసి , వస్తువుల వినియోగం పెంచారని అన్నారు. ప్రపంచీకరణ అనేది పేదవాన్ని దోచుకోవడానికి, కార్పొరేట్ సంస్థలను బలోపేతం చేయడానికే ఉపయోగపడుతున్నాయని,పాలకులు, కార్పొరేట్ సంస్థల కారణంగా నేటి యువత ఉద్యోగం, భద్రత కోసం రోజుకు 14 గంటలు పని చేస్తున్నారని,



ఇలాంటి శ్రమ దోపిడీ ,విష సంస్కృతి, సాంప్రదాయాలు మారాలని, కవులు కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సాహితీ జిల్లా సంస్థ బాధ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, సభ్యులు ఏభూషి నర్సింహ, మధు మోహన్, హనుమంతు, కొడారి వెంకటేష్, ముత్తి రెడ్డి, వెంకన్న , ఉప్పలయ్య, రాజేందర్,ముత్యాలు, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పదున్నేట్టంబడి మహ పడిపూజ

**బీబీనగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు గ్రామంలో అరిగే వెంకటేష్ గురుస్వామి 18 వ మహ పడిపూజ మహోత్సవం ఆదివారం గురు స్వాములు సాగర్, బాబు గురుస్వామి, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుర్వీ వేణు గౌడ్, బిజెపి సర్పంచ్ అభ్యర్థి కడెం పాండురంగం, బిఆర్ఎస్ అభ్యర్థి కనకపోయిన గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు,



మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, వివిధ గ్రామాల గురు స్వాములు, కొండమడుగు సన్నిధానం స్వాములు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎకగ్రీవమైన వార్డులో ఎలక్షన్ నిర్వహించాలంటూ నాయకుల నిరసన

**బీబీనగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

ఎకగ్రీవమైన వార్డులో ఎలక్షన్ నిర్వహించాలంటూ వార్డు నాయకులు నిరసన చేపట్టారు. బీబీనగర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతిలో సర్పంచ్, 14 వార్డులకు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్డులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లను దాకలు చేసారు. గ్రామ పంచాయతిలో 4 వ వార్డులో వివిధ పార్టీల నుండి ముగ్గురు అభ్యర్డులు వార్డులో పోటీ చేసేందుకు నామినేషన్ దాకలు చేయగా అందులో ఇద్దరు శనివారం వారి నిమినేషన్ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో వార్డులో ఉన్న ఒక్క అభ్యర్డి ఎకగ్రీవమయ్యాడు. ఆదివారం ఉదయం విత్‌డ్రా చేసుకున్న అభ్యర్థితో పాటు వార్డు నాయకులు గ్రామ పంచాయతి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి వార్డులో ఎలక్షన్ నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా వారు



మాట్లాడుతూ విత్‌డ్రా చేసుకున్న అభ్యర్డిని భయబ్రాంతులకు గురి చేసారని ఆరోపిస్తూ వార్డులో ఎలక్షన్ నిర్వహించాలని ఈ విషయమై ఎలక్షన్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# సచ్ఛంద సంస్థలతో బ్రహ్మకుమారీస్ ఒప్పందం

**సమాజ సేవకులకు బ్రహ్మకుమారీస్ శిక్షణ చేయూత**

**తసచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఘనంగా సన్మానం**

**పెద్ద సంఖ్యలో హాజరైన తెలుగు రాష్ట్రాల సేవా సంస్థలు**

**సచ్ఛంద సంస్థల ఐక్యత కోసం పిలుపు**

**బీబీనగర్ డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



సమాజంలోని వివిధ రంగాల్లో కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఐక్యమైతే అద్భుత ప్రగతి సాధ్యమవుతుందని వక్తలు పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు భౌతిక సేవలతో పాటు ఆధ్యాత్మికతను జోడించినట్లయితే సమాజంలో శాంతి,ఆనందాలు వృద్ధి చెందుతాయని అన్నారు.బీబీనగర్ సమీపంలోని బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో ఆదివారం స్వచ్ఛంద సంస్థల సమ్మేళనం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచి నుంచి వందలాది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.సైలెన్స్



రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె. రాజ్ కుమారీ,బి.కె.సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ ముఖ్య కేంద్రం నుంచి వచ్చిన సామాజిక సేవా నిపుణులు ఎన్.జీ.ఓ ప్రతినిధులకు వ్యక్తిత్వ,మానసిక వికాసం, జీవన నైపుణ్యాల గురించి వివరించారు. సదస్సు అనంతరం సమాజ సేవకులందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.బాల వికాస, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఎం.వి.ఫౌండేషన్,రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్, కస్తూర్బా తదితర విద్య,వైద్యం,మహిళా శిశు సంక్షేమం తదితర రంగాల్లో కృషిచేస్తున్న వందకుపైగా సంస్థలతో శిక్షణా కార్యక్రమాల కోసం ఒప్పందం చేసుకున్నారు.తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో గ్రామ స్థాయి వరకు విస్తరించి ఉన్న బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రాల్లో సామాజిక సేవకులకు ఉచితంగా నైపుణ్యాల శిక్షణ అందిస్తామని,ఎన్.జి.ఓల సేవలకు అన్ని విధాలా చేయూత అందిస్తామని చెప్పారు. బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ కేంద్రం సోషల్ వింగ్ వైస్ చైర్మన్ బి.కె.ప్రేమ్, బి.కె.వీరేందర్, బి.కె.అవతార్,బి.కె.గిరీశ్, బి.కె.పూనమ్, బి.కె.వందన, బి.కె. జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి సీతక్క సహకారంతో పసర పంచాయతీ అభివృద్ధి

**కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుమలత**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంత్రి సీతక్క సహకారంతో పసర పంచాయితీని అభివృద్ధి పరచుకుందామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలత అన్నారు. ఆదివారం పసర గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సుమలత ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో ఈసారి సిసి రహదారి లేని వీధి ఉండదని అన్నారు. అంతేకాక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న పసర ను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి సీతక్క చెప్పారని అన్నారు. కోతుల బెడద కోసం పదవిలో లేకున్నా ఆర్థిక సమస్యలు లెక్కచేయకుండా తన వంతు సహాయాన్ని ప్రజలకు అందించానని అన్నారు. సెంట్రల్ లైటింగ్ వీధిలైట్లు బ్యాలెన్స్ అంతర్గత రహదారుల నిర్మాణం సైడ్ డ్రయిన్ నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు వర్షాకాలంలో వరదల వల్ల జరుగుతున్న అనర్థాల నివారణ తదితర సమస్యలను శాశ్వతంగా నివారిస్తానని అన్నారు. ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ప్రూఫ్ చేసి చూపిస్తాన్నారు.

## నిబంధనలకు లోబడి ప్రచారం చేసుకోవాలి

**.ఎన్నికల నియమావలి పై అవగాహన కల్పించిన డిఎస్పీ రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రచారం చేసుకోవాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలోని జడ్పీఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా ఇతర పార్టీలను వ్యక్తులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టొద్దన్నారు. ఓటర్లను ప్రలోబ పెట్టడం,భయపెట్టడం చేయొద్దన్నారు. పోలింగ్ రోజు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో అభ్యర్థులు ప్రజలు ఉండా లన్నారు. ఘర్షణలకి దిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. కౌంటింగ్ అనంతరం ర్యాలీలు ఊరేగింపులు నిషేధం అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, వాడపల్లి ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఏ ఎస్ ఐ కోడిరెక్క జోజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచీకరణ పేరుతో జరిగే విధ్వంసాన్ని ఆపాలి

**కే. ఆనందాచారి తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

నేడు ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ ల పేరుతో మానవ సంబంధాల మధ్య జరిగే విద్వేషాలను నిరోధించుటకు తెలంగాణ సాహితీ సంస్థకృషి చేయాలని తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి కె ఆనందాచారి కోరారు. ఆదివారం భువనగిరి పట్టణ శివారులోని తెలంగాణ హోటల్ లో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ సాహితీ సంస్థ ఆవిర్భావ“ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి పాలకులు దేశంలో ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ పేరుతో మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు , తినే తిండిని మార్చివేసి , వస్తువుల వినిమయం పెంచారని ఆయన అన్నారు. ప్రపంచీకరణ అనేది పేదవాన్ని దోచుకోవడానికి, కార్పొరేట్ సంస్థలను బలోపేతం చేయడానికే ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. పాలకులు సనాతన ధర్మం పేరుతో అంటరానితనం , అస్పృశ్యత ను పెంచి పోషించాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల కారణంగా నేటి యువత ఉద్యోగం, భద్రత కోసం రోజుకు 14 గంటలు పని చేస్తున్నారని, ఇలాంటి శ్రమ దోపిడీ , విష సంస్కృతి, సాంప్రదాయాలు మారాలని, కవులు కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సాహితీ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ బాధ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, సభ్యులు ఏభూషి నర్సింహ, మధు మోహన్, హనుమంతు, కొడారి వెంకటేష్, ముత్తి రెడ్డి, వెంకన్న , ఉప్పలయ్య, రాజేందర్, నాగభూషణం , ముత్యాలు, రాజు తదితరులు పాల్గొన్నారు

# దీక్ష దివస్ లో జర్నలిస్ట్ లు

**.పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్న జర్నలిస్ట్**

**..స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చూపించింది జర్నలిస్టు**

**..హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 7.**

కేసీఆర్ దీక్ష దివస్ లో హన్మకొండ జర్నలిస్ట్ లు అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.స్వరాష్ట్ర సాధన ఉద్యమం లో జర్నలిస్ట్ పాత్ర విశిష్టమైనది అని ఆదివారం హన్మకొండ లోని బీ ఆర్ ఎస్ కార్యాలయం లో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమం లో మాజీ ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్ నేతృత్వంలో జర్నలిస్ట్ లతో అయన పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతుభారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పక్షాన కేసీఆర్ గారి దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమ నిర్వహణలో భాగంగా... జర్నలిస్ట్ మిత్రులతో మాట ముచ్చట కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు జరిపిన పోరాటాన్ని, ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష,




14 ఏండ్ల సుదీర్ఘ కాలం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి అండగా నిలిచి... తెలంగాణోద్యమంలో తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్ట్లని కలం కవాతు చేసి జర్నలిస్టందరికీ ధన్యవాదములు తెలిపారు ఎన్నో తెలంగాణ ఉద్యమ సంఘటనలకు జర్నలిస్ట్ లు సాక్ష్యం గా నిలిచారు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిది ఉద్యమానికి, నాటి టీఆర్ఎస్ పార్టీ కి ఉద్యమకారులను ప్రజలకు చేరువ చేసి, తెలంగాణ వాదాన్ని బలపరచిందాంట్లో జర్నలిస్ట్ ల కృషి ఎంతో ఉంది సమాజంలో జరిగే మంచి చెడును, న్యాయం అన్యాయాలను ప్రజల ముందు నిష్పక్షపాతంగా ఉంచేది కేవలం మీడియా మాత్రమే అని అన్నారు

## సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ తో ఘన నివాళి



**డిసెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం మరుడైన సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ ప్రజా రౌండ్ టేబుల్ సమావేశం హనంకొండలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది.సాయిశ్వర చారి చిత్రపటానికి ప్రొఫెసర్ వెంకటనారాయణ, ప్రొఫెసర్ సారంగపాణి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధీర్ , మాజీ తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ , కోకన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి, బీసీ ఉద్యోగ సంఘాల అసోసియేషన్ కన్వీనర్ బుసిగొండ ఓంకార్, బీసీ సంఘాల నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బుట్టి శ్యామ్, అడ్వకేట్ వివేక్, వేణుమాధవ్, సుధీర్, రామారావు, టిఆర్పి పార్టీ వరంగల్ అధ్యక్షుడు సంపత్ పటేల్, రామారావు, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షుడు పానుగంటి శ్రీధర్, మైనార్టీ నాయకులు నయీమ్, అంజద్ మీర్జా , కత్తరశాల దామోదర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రొఫెసర్ వీరస్వామి, డాక్టర్ కూరపాటి రమేష్ ప్రొఫెసర్ రాములు, మల్లేశం, తదితరులు సాయి ఈశ్వర చారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ భవిష్యత్తులో బీసీలకు రాజ్యాధికారం సాధించి వారికి నివాళులర్పిస్తామని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి బీసీకి ఓటు వేసి అత్యధిక స్థానాలు సాధించి సాయి ఈశ్వర చారి కి ఆ గెలుపును నివాళులుగా ఇద్దామని తీర్మానించారు, పార్లమెంటు శీతాకాల సమావేశంలో బీసీ బిల్లును ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ప్రైవేట్ బిల్లునున్న ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లను సాధించాలని రాజ్యాంగ సవరణ ద్వారా షెడ్యూల్ తొమ్మిదిలో అమర్చి రాజ్యాంగబద్ధంగా బీసీలకు హక్కులను సాధించే విధంగా పోరాటం ముందుకు సాగాలని త్వరలో 500 మందితో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామని సభ ఉమ్మడిగా ప్రతిపాదించింది. వివిధ రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీ ఎంపీలను, మంత్రులను, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రాజీనామా చేసి ప్రత్యక్ష బీసీ ఉద్యమాలకు వచ్చి బీసీ హక్కులను సాధించాలని డిమాండ్ చేయడం జరిగింది. అందరూ కలిసికట్టుగా ఉంటేనే బీసీ ఉద్యమం ముందుకు సాగుతుందని మనం కోరుకున్న లక్ష్యాన్ని చేదించవచ్చని పలువురు మేధావుల అభిప్రాయపడ్డారు. పార్టీ విధివిధానాలు ఏది ఉన్నప్పటికీ కూడా తాను బీసీల కోసం ముందు ఉంటానని దాస్యం వినయ్ భాస్కర్ చెప్పడం జరిగింది, మేధావులు త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణతో ఢిల్లీ మెడలు వంచైన బీసీలకు రావాల్సినటువంటి రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. త్వరలో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందిద్దామని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సాయి తేజ, జూగంటి రవీందర్, నలుబాల రవి కుమార్, నలుబోల సంజయ్, వివైప జిల్లా అధ్యక్షుడు నారాయణగిరి రాజు, కేడల ప్రసాద్, రాసూరి రాజేష్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత మండలాల్లో ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 7.**

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాలకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లాలో రెండో విడత మండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఐదు మండలాలైన ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 789, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1154లను ఆయా మండలాలకు



కేటాయించినట్లు తెలిపారు. రెండో విడత మండలాలకు 1943మంది పీవో, ఓపివోలను కేటాయించగా, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మొదటి విడత, రెండో విడత మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ ృ రమాకాంత్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో తడకమల్ల, తక్కెళ్ళపాడు, యాదగిరిపల్లిలో పోలీసు బృందాలు ఫ్లాగ్ మార్చ్ జరిపి ప్రజలకు భరోసా కల్పించారు. ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు, భయానికి లోను కాకుండా స్వేచ్ఛగా స్వతంత్రంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావలిని వివరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై ఎం లక్ష్మయ్య, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుళ్లు అరుణ పవిత్ర, నీలా, సుజాత, రమేష్, నాగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో విష్ణు రెడ్డి పర్యటన




**డిసెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో యువనేత పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 59వ డివిజన్ ఇందిరా నగర్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, యువజన నాయకుడు విష్ణు రెడ్డి సందర్శించారు. శిబిరంలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించి వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. స్థానికులు ఈ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. తరువాత 31వ డివిజన్ శాయంపేట ఇందిరా నగర్లోని ఆగాపే బాప్టిస్ట్ చర్చ్ 25వ రజతోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమ నిర్వాహకులు విష్ణు రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక అభిమానులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి దుర్మరణం

**ధర్మసాగర్ డిసెంబర్7(ప్రభాతవార్త):**

ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన శనివారం జరిగింది. ధర్మసాగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ల్యాగ రాజయ్య తండ్రి సాయిలు నివాసం ధర్మసాగర్ అను వ్యక్తి యొక్క కుమారుడు యోగేశ్వర్ అతని స్నేహితుడు శనివారం రోజున ద్విచక్ర వాహనంపై రాత్రి సమయం అందాద 12:30 గంటలకు ధర్మసాగర్ నుండి హనుమకొండకు వెళ్తూ ఉనికి చర్ల గ్రామం దాటిన తర్వాత వారు నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల కల్వర్టు లో పడిపోగా యోగేశ్వర్(21)గాయాలతో అక్కడికక్కడే మరణించడం జరిగిందని తన స్నేహితుడికి గాయాలు అయ్యాయని తెలిపారు.యోగేశ్వర్ తండ్రి రాజయ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## నిజాయితీతో ఐఫోన్ ని తిరిగి ఇచ్చిన సాదిక్

## అభినందించిన హన్మకొండ సీఐ మచ్చ శివకుమార్



**డిసెంబర్ 7, ప్రభాతవార్త,**

హనుమకొండ టౌన్ :సోనియా అనే మహిళ తన ఫ్యామిలీతో నయిమ్ నగర్ ఏరియాలో షాపింగ్ కొరకు బైక్ పై వెళుతూ తన బ్యాగుతో పాటు తన 60,000 విలువ గల ఐ ఫోన్ ని పోగొట్టుకొనగా, రంగు బార్ దగ్గర పంచర్ షాప్ నడిపే సాదిక్ కు ఫోన్ దోరకగా, వెంటనే హనుమకొండ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి సిఐ సమక్షంలో అట్టి మహిళ కు అప్పగించినాడు. సాదిక్ నిజాయితీ కి హనుమకొండ సిఐ మచ్చ

### గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై

# పీవోలకు రెండో విడత శిక్షణ కార్యక్రమం



**హనుమకొండబ్యూరో: డిసెంబర్ 7.**

హనుమకొండ జిల్లాలోని మొదటి విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో ప్రొసీడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఆయా మండలాల్లో నిర్వహించారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ లోని రైతు వేదికలో, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో, కమలాపూర్ మండలంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలోని మూడు మండలాల్లోఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ సీల్ చేసే విధానం, ఓటింగ్ ప్రారంభానికి ముందు, కౌంటింగ్ పూర్తయ్యాక సీల్ చేసే విధానం, కౌంటింగ్ సమయంలో వ్యాలీడ్, ఇన్ వ్యాలీడ్ ఓట్లను ఎలా గుర్తించాలనే అనే అంశాలపై మాస్టర్ ట్రైనర్లు ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలతో రూపొందించిన కరదీపికను ప్రిసైడింగ్ అధికారులకు అందజేశారు. ఆయా మండలాలల్లో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్ అధికారులకు అదే మండలంలోని గ్రామపంచాయతీలకు పదో తేదీన కేటాయించబడతారని, అదేరోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామగ్రితో సంబంధిత గ్రామపంచాయతీలకు వెళ్తారని శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. 11వ తేదీన ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్, మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమయ్యే కౌంటింగ్ నిర్వహణ, సర్పంచ్, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ ఫలితాలు, రిసెప్షన్ సెంటర్లో ఎన్నికల సామగ్రి అందజేసే వరకూ విధులు, బాధ్యతలను ప్రిసైడింగ్ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ ఎంపీడీవోలు వీరేశం, విజయ్ కుమార్, బాబు, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామన్న, పృద్వి, శివకోటి, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరరావు, నవీన్, బ్రహ్మచారి , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈశ్వరీ చారికి బీసీల నివాళులు

**బీసీల ఓట్లు బీసీల సీట్లు**

**సాధించాలని: డాక్టర్ కూరపాటి రమేష్**

**స్థానిక ఎన్నికల్లో బీసీ దండోరా**

**మోగాలి: మాజీ జెడ్పిటిసి వంగ రవి**

**రాజకీయ కూలీలుగా బీసీలు మార వద్దు: బీసీ**

**ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్**

**భీమదేవరపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



ముల్కనూరులో సాయి ఈశ్వరచారికి బీసీ సంఘ నాయకులు ఘన నివాళులర్పించారు. ఆదివారం రోజున మాజీ ఎంపీటీసీ బీసీ సంఘ నాయకులుమండల సురేందర్ ఆధ్వర్యంలోఈశ్వర చారి కి నివాళులర్పించిన అనంతరం పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీ దండాలు మోగాలని, బహుజనులంతా ఐక్యంగా ఉండి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని జడ్పిటిసి వంగ రవి అన్నారు. అగ్రకుల 60 శాతం ఉన్న బీసీలను అన్ని రంగాల్లో మనిషి వేస్తూ బీసీ ఐక్యతను చేసి కుట్రలు చేస్తున్నారని బీసీ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ అగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ అమలు చేయడంలో ద్రోహం చేసిందని ఈశ్వర ఆచార్య అనే బిసి యువకుడు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ.బీసీల ఓట్లు బీసీల సీట్లు సాధించి, బీసీల బలాన్ని నిరూపించాలని డాక్టర్ కూరపాటి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంఘ సంపత్, మాజీ ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి, ముల్కనూర్ బీసీ నాయకులు శనిగరం సదానందం, కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు నవాబ్ పాషా, దార్నా శ్రీనివాస్, ఎల్తూరి ప్రభాకర్, ఎదలాపూర్ సంపత్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## రాయపర్తి మండలంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విస్తృత పర్యటన

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 7**



రాయపర్తి మండలంలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచార వేడి తీవ్రతరం అవుతోంది. ఈ క్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు గన్నారం, టిక్యా తండా గ్రామాలను సందర్శించి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే ని స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువత పెద్దఎత్తున స్వాగతం పలికారు. గన్నారం గ్రామంలో ప్రజలను నేరుగా కలుసుకొని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయగల సమర్థ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని, వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు గ్రామస్థులను కోరారు..తరువాత టిక్యా తండా గ్రామంలో జరిగిన ప్రచార సభలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజల మద్దతు కోరుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడారు. స్థానిక సమస్యల పరిష్కారం, రహదారులు, నీటి సదుపాయాలు, విద్యుత్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పాలనలోనే వేగవంతం అయ్యాయని, వచ్చే రోజుల్లో గ్రామం మరింత అభివృద్ధి దిశగా సాగేందుకు కాంగ్రెస్ అభ్యర్థులే సరైన నాయకులు అని వారు ప్రజలకు వివరించారు..ఎమ్మెల్యే పర్యటనలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. గన్నారం, టిక్యా తండా గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు వస్తున్న ప్రజా మద్దతుతో పార్టీ నాయకత్వం విశ్వాసాన్ని వ్యక్తం చేసింది.






## గీసుగొండ లో పంచాయతీ ఎన్నికలు పోలీసుల గస్తీ

**ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్.**

**గీసు గొండ డిసెంబర్ 7 ప్రభాతవార్త.**



గీసు గొండ మండలంలో రాబోయే "స్థానిక సంస్థల ఎన్నికలను" దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతలు పటిష్టం చేయడానికి గీసుకొండ పోలీసులు "సి ఐ" ఆధ్వర్యంలో భారీ కవాతును( పెట్రోలింగ్) నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు చౌరస్తా కాక జన సమూహాలు ఎక్కువగా నివసించేటటువంటి ప్రాంతాల్లో కవాతు చేస్తూ మండలంలోని ఎన్నికల పరిస్థితిని పసిగట్టారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవకతవకలు, ఆకస్మిక ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టనున్నట్లు ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఈ కవాతు ముఖ్య ఉద్దేశము మండలములోని సాధారణ ఓటర్లకు పోలీసు వ్యవస్థ భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు కనులకు కట్టినట్లుగా ఆగుపడుట. దీని వల్ల ఓటరులో" సేఫ్టీ "అనే దృఢ సంకల్పం పెరుగుతుంది. ఇదే గీసుకొండ ఎస్‌హెచ్‌ఓ ప్రత్యేకత. ఇదే కాకుండా చట్ట వ్యవస్థను కాపాడడం, మండలములో అసాంఘిక కార్య కలాపాలను అరికట్టడం,ఎన్నికల నియమావళిని ప్రజాస్వామ్య పద్ధతిలో చేపట్టుట ,పోటీ చేసిన అభ్యర్థులకు, కార్యకర్తలకు, ప్రజలకు సరియైన సూచనలను తెలుపుతూ "మీ రక్షణకు మేమున్నాము" అనే ఒక ధైర్యాన్ని చేకూర్చారు. దీనివల్ల ప్రజలలో పోలీసు వ్యవస్థ పైన ఒక మంచి నమ్మకము ఏర్పడుతుంది. ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్, సబ్ ఇన్స్పెక్టర్ కుమార్,ఇతర ఎస్సైలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్లు, కానిస్టేబుల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గీసుగొండ మండల పంచాయితీ ఎన్నికల సర్పంచి పోటీ సభ్యుల గణాంకాలు

**గీసు గొండ ప్రభాతవార్త.**

మండల స్థాయిలో 21 గ్రామపంచాయతీ లుండగా అందులో 2 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా సర్పంచ్లను ఎన్నుకోవడం జరిగింది. అందులో ఒకటి "విశ్వనాధపురం "రెండు "చంద్రయ్య పల్లె." ఈ రెండింటిలో ఒకటి ( విశ్వనాధపురం ) వివాదాస్పదములో ఉన్న విషయం తెలిసినదే. మిగతా 19 గ్రామపంచాయతీలలో మొత్తము 73 మంది అభ్యర్థులు సర్పంచి ఎన్నికల బరిలో ఉన్నారు. మండలంలోని ఒక్కొక్క గ్రామపంచాయతీలో 2 నుండి 8 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని మండల గణాంకాలు వివరిస్తున్నాయి. అందులో రిజర్వేషన్ల ప్రకారం 19 గ్రామ పంచాయతీలలో 4 ఓసి, 4 బీసీ, 9 తీసి, 2 వీసి పంచాయతీలు ఉన్నాయి. ఇందులో ఎస్సీ మహిళా రిజర్వేషన్లు 2 ఎల్కుర్తి, వంచనగిరి. ఎస్టీ రిజర్వేషన్ 1 దశ్రుతండా, తీసి మహిళా రిజర్వేషన్లు 4 మచ్చాపూర్, కొమ్మాల,బొడ్డు చింతలపల్లి, గంగాదేవి పల్లె. ఈ విధంగా మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

## కరాటేలో బేతంచెర్ల విద్యార్థులకు పతకాలు

**గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



సుమన్ సూటోకన్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో జరిగిన టోర్నమెంట్లో మండలంలోని మచ్చర్ల శివారు బేతంచెర్ల గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఐదు బంగార పథకాలు, రెండు కాంస్య పథకాలు, రెండు రజిత పథకాలు సాధించిన్నట్లు పాఠశాల హెచ్ఎం ముయ్యబోయిన వెంకన్న తెలిపారు. సినీ హీరో, కరాటే లెజెండ్, బ్లాక్ బెల్ట్ 8 డాన్ డాక్టర్ సుమన్ విద్యార్థులను అభినందించి, బహుమతులు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫు కరాటే మాస్టర్ పెనుక ప్రభాకర్, టోర్నమెంట్ ఆర్గనైజర్ జల్లెల శ్రీనివాసరావు, మాస్టర్ సంజీవ పాల్గొన్నారు.

# ఓటమితో నిరాశవద్దు..
# సాధనచేసి విజయం సాధించాలి

## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :

గెలిచిన విద్యార్థులు మరింత కృషితో పైస్థాయి పోటీల్లో ప్రావీణ్యం సాధించాలని, అదేవిధంగా ఓటమిఎదురైన వారు నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో సాధనచేసి భవిష్యత్‌లో విజయం సాధించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆకాంక్షించారు. జనగామ జిల్లాకేంద్రంలో గుడాల భూమయ్య జ్ఞాపకార్థం గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ పోటీలకు ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. చెస్ పోటీల్లో 20పాఠశాలలకు చెందిన 101మంది విద్యార్థులు పాల్గొని వారు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈసందర్భంగా పోటీల్లో అగ్రస్థానం పొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి వారికి సైకిళ్లు బహుమతులుగా అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గెలిచిన విద్యార్థులు మరింత కృషితో పైస్థాయి పోటీల్లో ప్రావీణ్యం సాధించాలని, అదేవిధంగా ఓటమిఎదురైన వారు నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో సాధనచేసి భవిష్యత్‌లో విజయం సాధించాలని తెలిపారు. చెస్‌పోటీల్లో గెలుపొందిన విద్యార్థులలో సెయింట్ మేరీస్‌హైస్కూల్‌కు చెందిన ఆర్.నిహాల్, బి.మనిషా, సెయింట్ ఆన్స్ హైస్కూల్‌కు చెందిన పి.అభినవ్, నారాయణ స్కూల్‌కు చెందిన కె.సహస్ర, కె.సాక్షర, గీతాంజలి హైస్కూల్‌కుచెందిన పి.సంజయ్ ఉన్నారు. కార్యక్రమంలో గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్‌చైర్మన్ గుడాల శ్రీనివాస్, కోచైర్మన్ గుడాల వేణు, గుడాల శ్రీధర్, పంతులుప్రభాకర్, గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ -
# విశ్వకర్మ పట్టణ కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :

విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు దిగోజు నరసింహచారి ఆదేశాల మేరకు విశ్వబ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా సుద్దోజు నరసింహచారి, ఉపాధ్యక్షులుగా మహంకాళి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోడూరి వెంకటేశ్వర్లు కోశాధికారిగా కోడూరి కార్తీక్, గౌరవ అధ్యక్షులుగా కోడూరి రాములు, కోడూరి వెంకటచారి, మహంకాళి వెంకటయ్య, కోడూరు సిద్ధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులకు ఉపాధ్యక్షులు మండల కమిటీ సభ్యులకు సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంఘంసభ్యుల అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఎవరికీ ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి ప్రశాంత్, మహంకాళి ఉపేందర్, మహంకాళి యాదగిరి, మేడోజు శ్రీనివాస్, గడ్డోజు మల్లేశం, గొల్లపల్లి ఉపేందర్, మహంకాళి ఉపేందర్, తంగళ్ళపల్లి రమేష్, మడిపోజు వెంకటేశ్వర్లు, మడిపోజు ఆంజనేయులు, కోడూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఈశ్వరాచారి కుటుంబాన్ని
# ప్రభుత్వం ఆదుకోవాలి

## - బీసీజాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

బిసి రిజర్వేషన్లపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరికి మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరా చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈనెల 5న ఈశ్వరాచారి మరణిస్తే ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం బలహీన వర్గాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి అద్దం పడుతుంది కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చారి మరణంతో అనాథలైన ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా ఎక్స్‌గ్రేషియాతో పాటు భార్యకి ఉపాధి, పిల్లలకి విద్యను అందించే



విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాలు ముఖ్యంగా యువత సమస్యల పరిష్కారంకోసం, హక్కుల సాధన కోసం ప్ర బ. ం త ్ వ ం ెప్ర వ జా స్వా వ్య బ ద్ధ ం గా పోరాటం చేయాలి కానీ క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలు లాంటి విపత్కర చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘాలు, కులసంఘాలు ఈశ్వరాచారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సాయి ఈశ్వరచారి బలిదానంతోనైనా
# ఐక్యంగా ఉండండి..

## - పాస్ రాష్ట్ర అధ్యక్షులు డా.సంగని మల్లేశ్వర్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు అమలుకు అడ్డంకిగా మారిన కేంద్ర ప్రభుత్వం వైఖరిని ఎండగట్టాలని ఫూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బలిదానం చేసుకున్న తొలి బహుజన ఉద్యమకారుడు సాయి ఈశ్వరాచారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాస్‌అధ్యక్షులు మల్లేశ్వర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలుకు అడ్డంకిగా న్యాయస్థానాలకు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న బీసీ వ్యతిరేక విధానాలకు నిరసనగా, రిజర్వేషన్లు అమలు కాకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్ మొండి వైఖరిని తట్టుకోలేక, 94ఏళ్లుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని భరించలేక, ఒంటిపై పెట్రోల్ పోసుకొని బలిదానం చేసుకున్న బీసీ, విశ్వకర్మ బిడ్డ సాయి ఈశ్వరా చారి మరణం బీసీ సమాజాన్ని కలచివేసిందని అన్నారు. సాయి మరణంతో కళ్లుతెరచి, బీసీలు ఐక్యంగా ఉండి, రిజర్వేషన్ల అమలకు కేంద్రంతో పోరాటం చేసే విధంగా కాంగ్రెస్ పై ఒత్తిడి తెవాలని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గౌరవ అతిధిగా దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య బి.సురేష్ లాల్ మాట్లాడుతూ రిజర్వేషన్స్ సాధన కోసం ఆత్మహత్యలు పరిష్కారం చూపవని, గాంధేయవాదంతో పోరాడి బీసీలకు న్యాయంగా రావాల్సి న హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, జిల్లా కార్యదర్శి గోడిశాల సత్యనారాయణ, పాస్ జిల్లా నాయకులు సాంబమూర్తి, వీరాచారి, వేమన, కంజర్ల నరసింహ రాములు, ప్రనూప్ తదితరులు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.




జనగామ వార్త



# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులపై అన్యాయమే.

గోదావరిఖని ,ప్రభాతవార్త: ..



.. సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ౖబి1) ఇన్‌చార్జ్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రిటైర్డ్ కార్మికుల పట్ల జరుగుతున్న అన్యాయాలను తక్షణమే సరిచేయాల్సిందిగా సింగరేణి యాజమాన్యం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. .... 28 ఏళ్లుగా పెన్షన్ పెంపు లేదు.. ˇఇది ద్రోహం! ...ˇసుమారు 28 సంవత్సరాలుగా పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెరగలేదు. నేటికీ చాలా మంది రిటైర్డ్ కార్మికులు నెలకు వందల రూపాయలే పొందుతున్నారు. ఈ ధరలకు అది ఏ పనికీ రాదు” అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది 5 పెన్షన్ పెంపు - గతంలో అమలు చేసే నిబంధనను కూడా పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ˇకనీసం ..15,000 పెన్షన్ ఇవ్వాల్తీమాకు కావాల్సింది ఉపకారం కాదు.. హక్కు. ప్రస్తుత పరిస్థితుల్లో కనీస పెన్షన్‌ను వెంటనే ..15,000కి పెంచాలి. అలాగే 50 కరువు భత్యాన్ని పెన్షన్‌లో కలపాలి” అని రఫీ స్పష్టం చేశారు. ... వైద్య పరిమితిలో వివేఉన్నతాధికారులకు రూ.25 లక్షల మెడికల్ లిమిట్.. కార్మికులకు మాత్రం రూ.8 లక్షలే ఇది ఘోర అన్యాయం” అని ఆయన మండిపడ్డారు. గనుల్లో పనిచేసి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఎదుర్కొనే వారు కార్మికులేనని, అందరికీ అధికారుల్లాగే రూ.25 లక్షల వైద్య పరిమితి ఉండాలని డిమాండ్ చేశారు. గాట్యుటీ బకాయిలను వెంటనే చెల్లించాలిˉఎరిగిన రూ. 20 లక్షల గ్రాట్యువిటీని 2018 నుంచి అమలు చేయడం తప్పు అని రఫీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మార్చి 2016 నుంచే వర్తింపˇజేయాల్సిందని, ఆ కాలానికిˇ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

# అయ్యప్ప గుడిలో పూజలు చేసిన డిసిసి అధ్యక్షుడు

సుల్తానాబాద్, ప్రభాతవార్త

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి, శ్రీ అభయాంజ



నేయ స్వామి దేవాలయాలను ఆదివారం సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రమేష్ శర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, గురుస్వామి సాయిరీ మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటోను అందించారు. సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయాన్ని ఎనిమిది నెలల్లోనే నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించడం ఎంతో శ్రమతో కూడినదని, అయ్యప్ప దయతో అందరూ సుఖ సంతోషాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, అమీరిశెట్టి తిరుపతి, పన్నాల తిరుపతి, ఆకుల రాములు, ముస్థాల రవీందర్, అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు

# 9న ఘనంగా విజయ్ దివాస్

. గోదావరి ఖని, ప్రభాత వార్త:

.....తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని ఖివిజయ్ దివాస్ఖిగా ఘనంగా నిర్వహించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని గుర్తుచేశారు. నవంబర్ 29న ఖిదీక్షా దివాస్ఖిను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగాˇవిజయ్ దివాస్త్ పేరుతో పండుగలా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని అన్నారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ గారు తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు.

# ఓసి సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండ

నర్సంపేట,డిసెంబర్7,ప్రభాతవార్త



ఓసి ఛలో వరంగల్ సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని,ఓసి కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. నర్సంపేట పట్టణము యందు రెడ్డి శుభకార్య ప్రాంగణం కార్యాలయమునందు ఆదివారం ఓసి సింహ గర్జన సభ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటులో కంది గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పాల్గొని చలో వరంగల్ ఓసి మాట్లాడుతూ రెడ్డి వైశ్య బ్రాహ్మణ మార్వాడి కమ్మ వెలుమా కులస్తుల ఓసిల బీద బడుగు వర్గాల ప్రజలకి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ మరియు రాష్ట్రస్థాయి ఓసి ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండాలన్నారు.విద్యా మరియు ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు.ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ చారి కి ఆదయపరిమితి ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలి.ఓసి విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 నుండి 70కి తగ్గించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకములు ఓసి ఈడబ్ల్యూఎస్ వర్గాలకు వర్తింపచేయాలి ఓసి జనాభా ప్రతిపాదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి అని పలు డిమాండ్లు ప్రభుత్వానికి ప్రకటిస్తూ 11 జనవరి2026 ఆదివారం సాయంత్రం 03:00 గంటలకి ఓసి కుల బాంధవులు లక్ష మందితో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానం హనుమకొండ యందు చలో వరంగల్ ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ఓసీ కుల బాంధవులు పురుషులు మహిళలు పలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఓసి కుల బాంధవులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంది గోపాల్ రెడ్డి,ఎర్ర యాకోబు రెడ్డి,నల్ల మనోహర్ రెడ్డి,ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్లు రావు, వద్దే చిరంజీవి, దుబ్బ శ్రీనివాస్ గుప్తా, శింగిరికొండ మాధవ శంకర్ గుప్త, మేడవరపు కమలాకర్ రావు, ముదుంబై మాధవాచార్యులు, చకిలం కృష్ణమూర్తి గుప్తా, దుబ్బ రమేష్ గుప్తా,బండారుపల్లి చెంచారావు పల్లె శ్రీనివాస్ రెడ్డి, దోమకుంట్ల ప్రకాష్, మద్దెన పెల్లి ఉపేందర్ గుప్త,శింగిరికొండ రవీందర్ గుప్తా,బొమ్మన పెల్లి కేశవరెడ్డి, మోతే సంపత్ రెడ్డి, బొద్దిరెడ్డి నరసింహారెడ్డి, బత్తుల శ్రీనివాస్ రెడ్డి, జంగా తిరుపతి రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

చెన్నారావుపేట,డిసెంబర్7,ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ కార్యదర్శి ఎండి చిన్న భాష నరేంద్ర ప్రసాద్ కల్పన స్వప్న సూరయ్యతోపాటు మరికొంతమంది ఉన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎటుకూరి జయరాజు,మాజీ జెడ్పిటిసి.ఎటుకూరి బాలెజోజీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుదోట అల్లయ్య, మాజీ ఉపసర్పంచ్. జోజి.రాపెయేలు, సర్పంచ్.అభ్యర్థి.బోడ సేవ్య తదితరులు పాల్గొన్నారు.కాగా మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింగరబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన రమేష్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్,సర్పంచ్ అభ్యర్థి ధారా రంజిత్‌ల సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.



## జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు కేజీబీవీ విద్యార్థి ఎంపిక

దుగ్గొండి,డిసెంబర్7,ప్రభాతవార్త



జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు కేజీబీవీ విద్యార్థి సమీరా ఎంపికయ్యింది.కస్తూరిబా విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమీరా హైదరాబాదులో నవంబర్ నెల 22 23 24 వరకు జరిగిన పోటీలలో 68కేజీల విభాగంలో తన ప్రతిభ కనబరిచి పసిడి పథకం కైవసం చేసుకుంది.69 ఎస్జీఎఫ్అండర్ 17 ఇయర్స్ పోటీల్లో తెలంగాణ జట్టుకు ఎంపికైంది.ఈనెల 8 నుంచి 12 వరకు ఉత్తరప్రదేశ్లో బలియాలో జరిగే జాతీయస్థాయి పోటీలో పాల్గొంటుంది.జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని సమీరాను పీఈటి లావణ్యను స్పెషల్ ఆఫీసర్ మంజుల,జిసిడిఓ ఫ్లోరెన్స్ ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఎస్.ఆర్.వొకేషనల్ జూనియర్ కళాశాలలో డిసెంబర్ 9న జాబ్ మేళా

**-జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్**

నర్సంపేట,డిసెంబర్7,ప్రభాతవార్త

వొకేషనల్,పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థుల కోసం నర్సంపేటలో డిసెంబర్ 9(మంగళవారం)న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా ఎస్.ఆర్.వొకేషనల్ జూనియర్ కళాశాల నర్సంపేటలో నిర్వహించబడనుందన్నారు. సీఎస్సీ హెల్త్‌కేర్ సంస్థలో నియామకాల కోసం ఈ జాబ్ మేళా చేపడుతున్నట్లు ఆ సంస్థ డివిజనల్ మేనేజర్ హరీష్ వివరించారు.ఆయన తెలిపిన ప్రకారం ఫ్లెబోటమిస్ట్ ఉద్యోగాల కొరకు వరంగల్ జిల్లా నర్సంపేట,నెక్కొండ,పర్వతగిరి,సంగెం,ఖానాపూర్,చెన్నారావుపేట మండలాల పరిసర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.ఇంటర్ వొకేషనల్



ఎంఎల్‌టి, డిఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యూ (మగ/ఆడ), ఏఎన్ఎం,జీఎన్ఎం, బిఎస్సీ ,(ఎంఎల్‌టి),డిఎస్సీ(నర్సింగ్) తదితర పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన అర్హులైన అభ్యర్థులు ఈ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు.అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు రెండు జిరాక్స్ సెట్లతో ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఇంటర్వ్యూకి హాజరు కావాలని సూచించారు.జాబ్ మేళాలో ఎంపికయ్యే విద్యార్థులకు తమ స్వంత మండలంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని హరీష్ తెలిపారు.జతపరచాల్సిన పత్రాలు దరఖాస్తు పత్రం విద్యార్హత మెమోలు,అనుభవ పత్రాలు ఆధార్ కార్డు,పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (3) తో హాజరు కావాలన్నారు.వివరాలకు కొయ్యడి సనత్ కుమార్ ఛైర్మెన్ ఎస్ ఆర్ వొకేషనల్ జూనియర్ కళాశాల,అమ్మ హాస్పిటల్ ఎదురుగా నర్సంపేటలో సంప్రదించండి. సెల్: 9493040508, 9849506926. ఈ క్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా శ్రీధర్ సుమన్,ఆఫీస్ సూపరిటెండెంట్ నూనావత్ రాజా శేఖర్,సంపత్ కొలంబో,ఎస్ఆర్ వొకేషనల్ కళాశాల ఛైర్మన్ కొయ్యడి సనత్ కుమార్ పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

చెన్నారావుపేట,డిసెంబర్ 7,ప్రభాతవార్త



మండలంలోని పాత ముగ్దంపురం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బండారి సత్యం ,నన్ను మాన కుమారస్వామిలు దశబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం రాకపోవడంతో నిరాశకు లోనై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్, మంచిక రమేష్,పోలేపల్లి రమేష్,దొనికల చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు..

## పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు తప్పవు

చెన్నారావుపేట,డిసెంబర్7,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగ పని చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని గ్రామ పార్టీ అధ్యక్షుడు నన్నుమాస వీరస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ అల్వాల శ్రీనివాస్ అన్నారు. మండల పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని పాత ముగ్దంపురం గ్రామంలో కార్యకర్తల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ గ్రామంలో చేలా మని అవుతున్న ఇద్దరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌కి అమ్ముడు పోయారని ఆరోపించారు.స్థానిక పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని స్పష్టం చేశారు.పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు పలికిన నేపథ్యంలో బండారి సత్యం,ననుమాస కుమారస్వామికి నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి సంబంధం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలేపల్లి భిక్షపతి,మంచిక బంటి,దోనికల భార్గవ్,మదాసీ రమేష్,కట్టూరి లక్ష్మణ చారి,ఆలువాల స్వామి,బొత్త, జన్నురమేశ్ ,సంపత్,మదాశి రమేష్,సెంకేసి రంజిత్,హోలీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ హోంగార్డుగా రాంబాబు

ఖానాపురం,డిసెంబర్7,ప్రభాతవార్త



ఖానాపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రాంబాబు ఉత్తమ సేవలందించినందుకు గాను ఆదివారం 63వ హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా హోంగార్డు రాంబాబు మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఖానాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది రాంబాబుకు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించండి

**ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుంది**
**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**గోరి కొత్తపల్లి, రేగొండ మండలాలలో విస్తృత ప్రచారం**




రేగొండ డిసెంబర్ 07 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి, రేగొండ మండలాల్లోని జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, రేగొండ, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్, నిజం పల్లి, గోరికొత్తపల్లి, తిరుమలగిరి, రంగయ్యపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గడ్డం విజయ సుధాకర్ ను కార్యకర్తలు గెలుపు కొరకు పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, కోలేపాక సాంబయ్య, గండి తిరుపతి, మేకల రవికుమార్, పట్టేమ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సైన్స్ ఫెయిర్ లో సింగరేణి పాఠశాలకు ద్వితీయ బహుమతి

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి తెలిపారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వి గోపి ఆధ్వర్యంలో తయారుచేసిన పరికరాలకు ఏడో తరగతి చెందిన పూజ్యలక్ష్మి, శ్రీ రక్షి తలకు ద్వితీయ బహుమతి సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడం పట్ల విద్యార్థులను అభినందించారు.

## ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణం గాంధీనగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ ఒలంపియాడ్ లెవెల్ 1 ఫలితాలలో 194 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై లెవెల్ 2 పరీక్షకు ఉత్తీర్ణత సాధించారని పాఠశాలల ఏజీఎం పద్మాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దొమ్మటి ప్రసాద్ మాట్లాడుతూ ఆప్టిట్యూడ్ విభాగంలో 11 మంది విద్యార్థులు ఇంగ్లీష్ విభాగంలో 37 మంది విద్యార్థులు, జనరల్ నాలెడ్జి మరియు సోషల్ విభాగంలో 53 మంది విద్యార్థులు, మ్యాథ్స్ విభాగంలో 71 మంది విద్యార్థులు, సైన్స్ విభాగంలో 22 మంది విద్యార్థులు కలిపి మొత్తంగా 194 మంది విద్యార్థులు లెవెల్ 1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి లెవెల్ 2 పరీక్షకి అర్హత సాధించారని తెలిపారు. ఒలింపియాడ్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వర రావు, ప్రైమరీ కోఆర్డినేటర్ అలేఖ్య ,డీన్ స్వామి , ఒలింపియాడ్ ఇంచార్జ్ భాస్కర్, ప్రైమరీ ఇంచార్జ్ భవాని, ప్రైమరీ ఒలింపియాడ్ ఇన్చార్జి సుచిత్ర,అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హన్మకొండ జిల్లా తుది జాబితా

హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 7.

హనుమకొండ జిల్లాలో మొదటి, రెండో విడత మండలాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు సంబంధించి అభ్యర్థిత్వాలు స్వీకరించినవి, తిరస్కరించినవి, ఉపసంహరించుకున్నవి, ఏకగ్రీవమైనవి, తుది పోటీ లో ఉన్న వివరాలివి. హనుమకొండ జిల్లాలో మొదటి విడత మండలాలు ( భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్)
సర్పంచులు వార్డు స్థానాలు స్వీకరించిన నామినేషన్లు 496 1747తిరస్కరించిన నామినేషన్లు 4 13డుప్లికేట్ నామినేషన్లు96 35చెల్లుబాటు అయ్యే నామినేషన్లు 396 1699ఉపసంహరించుకున్న నామినేషన్లు 127 207ఏకగ్రీవంగా ఎన్నికైనవి 5 153తుది పోటీలో ఉన్న అభ్యర్థులు 264 1339 4 గ్రామ పంచాయతీలలో మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికైనవి. గ్రామ పంచాయతీ వీర్లగడ్డ తండా (మ) భీమదేవరపల్లి. గ్రామ పంచాయతీ గుంటూరుపల్లి (మ) ఎల్కతుర్తి. గ్రామ పంచాయతీ శాంతి నగర్ (మ) ఎల్కతుర్తి. గ్రామ పంచాయతీ కొత్తపల్లి (మ) కమలాపూర్భీమదేవరపల్లి మండలం లోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో కేవలం సర్పంచ్ పదవి మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికైంది.రెండో విడత మండలాల్లో ( ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల)సర్పంచులు, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లు, తిరస్కరించబడినవి, ఉపసంహరించుకున్నవి, ఏకగ్రీవంగా ఎన్నికైనవి, పోటీ చేసే అభ్యర్థుల వివరాలు. సర్పంచులు వార్డు స్థానాలు1. అందిన నామినేషన్లు 524 1 8 3 4 2 . తిరస్కరించబడిన నామినేషన్లు 2 53. డుప్లికేట్ నామినేషన్లు120 324. చెల్లుబాటు అయ్యే మొత్తం నామినేషన్లు 402 17975. ఉపసంహరించుకున్న నామినేషన్లు 148 2356. ఏకగ్రీవంగా ఎన్నికైనవి 6 1207. తుది పోటీలో ఉన్నవారు 248 1442మొత్తం 5 గ్రామపంచాయతీలలో అన్ని స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి.. గ్రామ పంచాయతీ కేశవనగర్ (మం) ధర్మసాగర్. గ్రామ పంచాయతీ నర్సింగరావుపల్లి (మం) ధర్మసాగర్. గ్రామ పంచాయతీ కొత్తపల్లి (మం) హసన్ పర్తి. గ్రామ పంచాయతీ బండ తండా (మం) వేలేరు. గ్రామ పంచాయతీ చింతల్ తండా (మం)వేలేరు.. గ్రామ పంచాయతీ అర్వపల్లి (మం) హసన్పర్తిలో మాత్రం కేవలం సర్పంచ్ పదవే ఏకగ్రీవమైంది.

## బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్

అశ్వాపురం, ప్రభాత వార్త

69వ ఎస్ జి ఫ్ అండర్ 14 బాయ్స్ క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలను హెవీ వాటర్ ప్లాంట్ హోమిబాబా క్రికెట్ గ్రౌండ్ నందు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి గౌరవ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు హెవీ వాటర్ ప్లాంట్ జిఎం ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వీ నరేష్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీల్లో మొదటి స్థానం రంగారెడ్డి జట్టు రెండో స్థానం హైదరాబాద్ జట్టు చేజిక్కించుకుంది.

## సాయి ఈశ్వర చారి మృతి పట్ల కొవ్వొత్తులతో సంతాపం

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ సెంటర్లో శనివారం రాత్రి స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సాయి ఈశ్వర చారి ఆత్మకు శాంతి చేకూరాలనే ఆకాంక్షతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీసీ రిజర్వేషన్ల కోసం, బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానం చేసుకున్న నేపథ్యంలో స్వర్ణకార సంఘం సభ్యులు, కుల సంఘ పెద్దలు ర్యాలీలో పాల్గొని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం సాయి ఈశ్వర చారి గారికి ఘన నివాళులు అర్పించారు.స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానందం మాట్లాడుతూ!'తెలంగాణలో ఏ ఉద్యమం జరిగినా కూడా మా స్వర్ణకార బిడ్డలే ముందుండి బలిదానాలు చేస్తున్నారు. ఇకపై ఎవ్వరూ ఇలాంటి ఆత్మబలిదానాలు చేయకూడదు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారి, ప్రస్తుత బీసీ ఉద్యమంలో సాయిఈశ్వరాచారి చేసిన బలిదానాలను ప్రభుత్వం గుర్తించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లుతెరిచి బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రిజర్వేషన్లు తక్షణం కల్పించాలి" అని డిమాండ్ చేశారు.సాయిఈశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయలకు తగ్గకుండా ఎక్స్గ్రేషియా మరియు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం" అని తెలిపారు. ఎంతమంది బీసీ పిల్లలు బలిదానాలు చేస్తే రిజర్వేషన్లు ఇస్తారు? అగ్రకుల పార్టీలు, అగ్రకుల నాయకులు ఏ ఒక్కరు కూడా ఇలాంటి ఉద్యమాల్లో ప్రాణత్యాగాలు చేయలేదు. కానీ బీసీలే బలి అవుతున్నారు. మా హక్కులను అడ్డుకుంటే దీనికి అగ్రకుల పార్టీలు తప్పకుండా మూల్యం చెల్లించాల్సి వస్తుంది" అని తీవ్రంగా మండిపడ్డారు.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, కోటి రూపాయల ఎక్స్గ్రేషియా మరియు ప్రభుత్వ ఉద్యోగాన్ని తక్షణం ప్రకటించాలని సంఘం ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, కుల సంఘ పెద్దలు, స్వర్ణకార సంఘ నాయకులు కట్ల శంకరమూర్తి, రాజేష్, మోహన్, బిబి చారి, నవీన్ కుమార్, సురేష్, సాంబమూర్తి, రాజకుమార్, శివకుమార్, రమేష్ ,హరీష్ , తిరుమల తదితరులు పాల్గొన్నారు.



## పోటీచేసే అభ్యర్థులు ప్రచార ఖర్చును నమోదు చేయాలి

బయ్యారం,డిసెంబర్7,ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయ వివరాల నమోదు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని మండల ఎంపిడిఓ దీపిక అన్నారు. బయ్యారం మండలకేంద్రంలో రైతువేధిక వద్ద అన్ని గ్రామాల సర్పంచ్, వార్డు మెంబర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు పాటించాల్సిన నియమాలపై అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి 1.5లక్షలు ఖర్చుచేయాలని, వార్డు సభ్యులు 30ఖర్చుచేయాలన్నారు. అదేవిధంగా బయ్యారం, కొత్తపేట గ్రామ పంచాయతీలు 5వేల జనాభాకు మించి ఉండడం వలన సర్పంచ్ అభ్యర్థికి 2.5లక్షలు, వార్డు మెంబర్ 50వేలు ఖర్చు చేయాలన్నారు. ఖర్చుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి ఎంపిడివో కార్యాలయంలో డిస్టిక్ అబ్జర్వర్స్ సమక్షంలో మూడుసార్లు తీసుకరావాలన్నారు. ఈ నెల 8,10,12తేదీల్లో ఖర్చు వివరాలు తెలుపాలన్నారు. అభ్యర్థులు 12వ తేదీ సాయంత్రం 5గంటల లోపు ప్రచారం ముగించాలన్నారు. ఖర్చు వివరాలు సరిగా చూపకపోతే రాబోయే ఐదు సంవత్సరాలు ఎన్నికల్లో నిలబడే అవకాశం కోల్పోతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహాశీల్దారు నాగరాజు, సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, ఎంపీఓ చంద్రమోహన్, ఏజెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తులు వచ్చాయి.. ఇక ప్రచార జోరు

చిన్నగూడూరు,డిసెంబర్7,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికలు వాస్తవానికి పార్టీలతో సంబందం ఉండదు, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పార్టీల గుర్తులపై జరుగవు. ప్రస్తుత సమయంలో అన్ని రాజకీయ పార్టీలు సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు సైతం తమ వర్గం వ్యక్తి గెలవాలన్న కసిలో ఉన్నాయి. ఎన్నికల్లో తమకు అనుకూలమైన వ్యక్తి గెలిస్తేనే రానున్న రోజుల్లో జరిగే జెడ్పిటిసి, ఎంపిటీసీ స్థానాలను సైతం గెల్చుకోవచ్చనే భావనలో ఉన్నారు.

**-మండలంలోని ప్రతి గ్రామంలో ఇదే చర్చ..!**

ఏ పార్టీ నుండి ఎవరెవరు పోటీ చేస్తారో మండలంలోని ప్రతి గ్రామంలో నలుగురు ఒక దగ్గరకు చేరితే చాలు చర్చోపచర్చలు సాగుతూనే ఉన్నాయి. పోటీలో ఉన్న నేతల గురించి చర్చించుకుంటున్నారు. కొందరు అభ్యర్థులు నేను కచ్చితంగా నిలబడతానని నన్ను ఆశీర్వదించండి అంటూ గ్రామాల్లో అభ్యర్థులు వారికి ఉన్న సాన్నిహిత్యంతో వరుసలు కలుపుతూ అప్యాయంగా పిలుస్తూ పలుకరిస్తూ ముఖ్యమైన వారి ఇంటికి ఆశీర్వదించాలని ప్రాదేయపడుతున్నారు. అధికారికంగా గుర్తులు కేటాయించడంతో ఇక నుండి గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. నిన్నటి వరకు మండల పరిధిలోని మేఘ్యా తండా, మంగోలిగూడెం సర్పంచ్ స్థానాలకు ఏకగ్రీవం అయ్యాయి. అదే విధంగా మంగోలిగూడెంలో ఒక్క వార్డుకు మాత్రమే ఎన్నిక జరుగనుంది.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

చిన్నగూడూరు,డిసెంబర్7,ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికల్లో బరిలో నిలిచే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల వ్యయ నిర్వహణ అధికారి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఎన్నికల నియమావళి ఖర్చు వివరాలను అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు సంపత్‌కుమార్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఎన్నికల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో న్యాయవాది మృతి

గార్ల,డిసెంబర్7,ప్రభాతవార్త:



గార్ల పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన కందుకూరి లక్ష్మణ్(35) అనే యువ న్యాయవాది అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడు లక్ష్మణ్ చిన్ననాటి నుండి చదువుపట్ల ఆసక్తితో డిగ్రీ, ఎల్ఎల్‌బి చదువుకొని న్యాయవాదిగా పనిచేస్తున్నాడని, మృతునికి బార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. లక్ష్మణ్ మృతదేహంపై న్యాయవాదులు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. లక్ష్మణ్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

**వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కుల సంఘం ఎన్నిక**

**వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులుగా అచ్చ వినోద్ కుమార్, చింతం యాదగిరి**

**హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సాయిని నరేందర్, అంకతి సాంబయ్య**

డిసెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



సకల సామాజిక రంగాల్లో పెరిక కులస్తులు అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ పెరిక కుల రాష్ట్ర కమిటి కృషి చేస్తుందని, ప్రభుత్వ పెద్దల సహకారం తీసుకొని ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి అందులో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మించి పెరిక కుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రం పెరిక వాడ ప్రతాపరుద్ర ఫంక్షన్ హాల్ లో దిడ్డి నరేందర్ అధ్యక్షతన జరిగిన వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కమిటి ఎన్నిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐక్యత ద్వారనే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్ర కమిటి చొరవతో పెరిక కుల ప్రజలను విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాజకీయ రంగంలో బి.సి వాటా కోసం జరిగే పోరాటంలో పెరిక కులస్తులను ముందుంచుతామని రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్షీ మ్మనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లాల పెరిక సంఘం ఎన్నికల్లోవరంగల్ జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్, అధ్యక్షుడుగా అచ్చ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చింతం యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్, కోశాధికారిగా బేరె శంకర్, ఉపాధ్యక్షులుగా బేరి శరత్, బిళ్ళ కిషోర్, అక్కల రమేష్, ప్రచార కార్యదర్శిగా పోతరాజు రాజేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా నంద్రె అమర్, సంయుక్త కార్యదర్శిగా బొలుగొడ్డు ప్రభాకర్, న్యాయ సలహాదారుగా బరుపటి రవిరాజు, మీడియా ప్రతినిధిగా ముద్దసాని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుంచు జగదీష్, కానుగంటి రాజు, బేర కిషన్, బిల్లా రమేష్, గౌరవ సలహాదారుగా సుంచు కట్టమల్లులను ఎన్నుకున్నారు. అలాగే హనుమకొండ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా న్యాయవాది, సామాజిక ఉద్యమకారులు సాయిని నరేందర్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బోల్ల వీరప్రతాప్, ఉపాధ్యక్షులుగా వనపర్తి రాజన్న, కెత్తె రవి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అచ్చ పరమేశ్వర్, కోశాధికారిగా పూజారి జితేందర్, ప్రచార కార్యదర్శిగా ఆడిటర్ పూజారి సత్యనారాయణ, కార్యదర్శులుగా సంగని సాంబయ్య, ఆక జగదీష్, ప్రచార కార్యదర్శిగా అప్పని వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ నాయకులకు ప్రొఫెసర్ వడ్డే రవీందర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చింతం లక్షీ మ్మనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి రంగారావు, కర్రె సురేందర్, అసోసియేట్ అధ్యక్షులు సంగని హరికిషన్, కోట మల్లికార్జున్, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బుయ్యాని శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పని సతీష్, ములుగు జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకు చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, గంప నాగరాజు, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్, బుసిగొండ ఓంకార్, అప్పని మాధవరావు, చింతం రమేష్, మీశెట్టి రాజేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులు తాడిశెట్టి క్రాంతి కుమార్, వల్లాల జగన్ గౌడ్, తదితరులు అభినందనలు తెలిపారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## స్టూలు గుర్తుకు ఓటెద్దాం.. విద్యావంతున్ని గెలిపిద్దాం

బయ్యారం,డిసెంబర్7,ప్రభాతవార్త:



బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నత చదువులు చదివి వార్డు పోరులో నేనుసైతం అంటూ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన 4వ వార్డు బరిలో రచ్చ చంద్రమౌళి నిలిచారు. కేవలం పదవుల కోసమే పోటీ చేయడం లేదని, గ్రామ, వార్డు సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండాగా గ్రామపంచాయతి నుండి వార్డులకు వచ్చే నిధులలో ప్రతి రూపాయని నిజాయితీగా పక్కాగా ప్రజల అవసరాలకు ఖర్చు చేయించడమే తన ద్యేయంగా అవినీతికి తావులేకుండా వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామి ఇస్తున్నానన్నారు. ఆధునిక ఆలోచనలతో, సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన నన్ను ఆదరించి 4వ వార్డు ఓటరు ఆశయాలు తమ అమూల్యమైన ఓటును స్టూలు గుర్తుకు వేసి గెలిపించి ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని రచ్చ రాజమౌలి అన్నారు.

## అవకాశం ఇవ్వండి.. 6వ వార్డును అభివృద్ధి చేస్తా

బయ్యారం,డిసెంబర్7,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన 6వ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న తిరుమల స్వర్ణలతకు మీ అమూల్యమైన ఓటు స్టూలు గుర్తుకు వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తిరుమల స్వర్ణలత కోరారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ 6వ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి వార్డు మెంబర్‌గా అవకాశం ఇవ్వాలని కోరారు. డ్రైనేజీ వ్యవస్థతో పాటు రోడ్లు, పరిశుభ్రత, వీదిలైట్లతో పాటు అభివృద్ధికి పాటుపడుతానన్నారు. 6వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి వార్డు మెంబర్‌గా విజయం సాదించే దిశగా సహకరించాలని కోరారు. తనకు సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధి బాటలో నడిపిద్దాం

బయ్యారం,డిసెంబర్7,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్ధిని పెద్దినేని శాంత(బేబి) 14వ వార్డు అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానన్నారు. బయ్యారం మండలకేంద్రంతో పాటు కట్టుగూడెం గ్రామంలో 14వ వార్డు విస్తరించి ఉన్నందున గ్రామాల్లో అభివృద్ధి జరుగాలంటే అందరు కలసికట్టుగా గ్యాస్‌పొయ్యి గుర్తుపై ఓటు వేసి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.

## ముగిసిన రెండవ విడుత నామినేషన్ల పర్వం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో రెండవ విడుత నామినేషన్ల పర్వం ముగిసింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 169సర్పంచ్ స్థానాలకు నామినేషన్‌లు దాఖలు కాగా 1411మంది వార్డు సభ్యులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు.

# పార్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్

నర్సింహులపేట,డిసెంబర్07 ప్రభాతవార్త

పార్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన సూచన మేరకు పార్టీ నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉండాలని క్రమశిక్షణ చర్యలు పాటించాలని అన్నారు.నర్సింహులపేట గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి గుండాల బిక్షం పార్టీకి అనుగుణంగా నడుచుకోకపోవడం



వలన ఆయనను పార్టీ నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. తన సొంత నిర్ణయం కాదని అధిష్టానం నిర్ణయం ప్రకారం అభ్యర్థిగా యాకయ్యను ఎంపిక చేయడం జరిగిందని అయినప్పటికీ దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ప్రచారం చేయడం సబబు కాదని అన్నారు.డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు.ఇప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోటోలు కానీ పెట్టుకొని ప్రచారం చేసుకునే నైతిక హక్కు వారికి లేదని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వేముల జైపాల్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దశ్రు నాయక్,బీసీ సెల్ అధ్యక్షుడు వెంకన్న,సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్,సర్పంచ్ అభ్యర్థి పెదమాముల యాకయ్య,సోషల్ మీడియా ఇన్చార్జి చిర్ర సతీష్, గూగులోతు రాజేందర్,కాస యాకయ్య, ఎర్ర రవి,దూరు యాకయ్య తదితరులు ఉన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు లేదుఎమ్మెల్యే గెలుపు కొరకు కృషి చేశాం

నర్సింహులపేట,డిసెంబర్07 ప్రభాతవార్త

తాను 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ గెలుపు కోసమే కృషి చేశానని ఈరోజు నన్ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ కు లేదని నర్సింహులపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ రెబల్ అభ్యర్థి గుండాల భిక్షం తీవ్రంగా విమర్శించారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండాల బిక్షం మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుని అనుమతి లేకుండానే ఏకపక్ష నిర్ణయాలతో మండల మొత్తంగా ఆయన చెప్పింది వేదంగా అన్నట్లుగా పార్టీని అస్తవ్యస్తంగా నడిపిస్తున్నాడని అన్నారు.ఏ రోజు కూడా కాంట్రాక్టు పనులు గాని,పథకాలు తనకు గాని అడగలేదని అన్నారు.ఆయన పార్టీ ముసుగులో ప్రతిపక్ష పార్టీలకు సహాయ సహకారాలు చేస్తున్నారని,డబ్బుల కొరకు అమ్ముడు పోయే వ్యక్తులము కాదని పార్టీ కొరకు కష్టపడ్డామని, ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఎన్నికలకు నిరంతరాయంగా కృషి చేశామని అన్నారు.ఒకే ఇంట్లో నాలుగు పదవులను అనుభవిస్తున్నారని దళితుల పట్ల మమకారం లేదని మమ్మల్ని అగౌరవ వపరుస్తున్నారని అన్నారు.అవకాశం వచ్చిన రిజర్వేషన్ సర్పంచ్ పదవి ఆయనకి ఇష్టం లేదని,ఆయనకు ఇష్టం ఉన్న అభ్యర్థులకు నడుచుకునే వ్యక్తికే అవకాశం ఇచ్చారని అన్నారు. మేము జీవితాంతం కాంగ్రెస్ పార్టీతోనే కొనసాగుతామని ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే పనిచేస్తామని అన్నారు.



# ఉన్నత చదువు చదువుతూనే సర్పంచ్ బరిలో

నర్సింహులపేట,డిసెంబర్07 ప్రభాత వార్త:

ప్రభాత వార్తమండలంలోని వస్త్రంతండా గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా అఖిలను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలా మాట్లాడుతూ.. ఎంబీఏ



పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీలో బీఈడీ చదువుతూనే గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు.చదువుకున్న విద్యార్థినినని,గెలిపిస్తే తండాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.తనను గెలిపిస్తే రైతులు పండించిన పంటలకు గ్రామంలోనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభిస్తామని,గ్రామైక్య సంఘాల ద్వారా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని అన్నారు.చదువుకున్న విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో రాణించేందుకు కంప్యూటర్ల ద్వారా డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు.తండావాసులు ఆదరించి తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాల్సిందిగా ఆమె అభ్యర్థించారు.

# గ్రామస్తుల అభిమానాన్ని చూరగొంటున్న సర్పంచ్ అభ్యర్థి

మంథని ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారు విభిన్న రీతిలో ప్రచారాలు చేస్తూ అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు. మండలంలోని కాకర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెండ రాజయ్య తనదైన రీతిలో ప్రచారాన్ని చేసుకుంటున్నారు. రాజయ్య స్వతహాగా గ్రామంలో వంటలు చేస్తూ అందరికీ సహాయకారిగా ఉంటున్నాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో జరుగుతున్న ఒక కార్యక్రమంలో ఆయన స్వయంగా అందరికీ వంట చేయడంతో ఆయన ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. గ్రామంలో ఏ శుభకార్యం జరిగిన రాజయ్య చేతి వంట నీ అందరూ తింటారు .అందరికీ ఆయన ఉచితంగా వంట చేసి పెట్టడం పట్ల ఆయన పైన గ్రామస్తులకు ప్రత్యేక అభిమానం ఉంది. దీనిలో భాగంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మెండ రాజయ్య కు గ్రామస్తులు అండగా నిలిచి మద్దతును ప్రకటించారు.

# రైతాంగ వ్యతిరేక విత్తన, విద్యుత్ బిల్లులను వ్యతిరేకించాలి: ఏఐకేఎంఎస్

నెల్లికుదురు, డిసెంబర్ 7, ప్రభాతవా

రైతు వ్యతిరేక, పేదలవ్యతిరేక, విత్తన చట్టం 2025, విద్యుత్ చట్టం 2025 ముసాయిదా బిల్లులను వ్యతిరేకించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 8వ తేదీన భారతదేశ మంతటా ప్రజా వ్యతిరేకమైన, రైతాంగ వ్యతిరేకమైన 2025 విత్తనాలు బిల్లు, 2025 విద్యుత్ బిల్లు కాపీలను దగ్ధం చేయాలని పోరాటాలను తీవ్రతరం చేయాలని ఎస్ కె ఎం నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో చిన్న, సన్న కారు రైతులను నాశనం చేయుటకు కొత్తగా 2025 విత్తన చట్టాన్ని తెచ్చి దేశవిత్తన సార్వభౌమత్వాన్ని బహుళజాతి సంస్థలు, దేశీయ గుత్తాధిపతులకు అప్పగించాలని విత్తనబిల్లులో రైతుల హక్కులను, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించివేయడమే. బహుళ జాతి సంస్థలే విత్తన ధరలను నిర్ణయించడం, రైతులను పీడించి, దోచుకోవడానికి అవసరమైన నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయి. అని వెంకటేశ్వర్లు అన్నారు. 2025 విత్తనాల బిల్లు ముసాయిదా భారత్ నియంత్రణను పీపీవిఆర్ (మొక్కల రకాలు, రైతుల హక్కులు) రక్షణ చట్టం 2001 సీబీడీ (జీవవైవిధ్యం పై సమావేశం),భారత్ యొక్క అంతర్జాతీయ నిబంధనలకు భిన్నంగా విత్తన



రంగంలో సమతుల్యతను, పెద్ద కార్పోరేట్, బహుళ జాతి సంస్థ లకు లాభదాయకంగా మారుస్తుంది. అసలే దిగుబడి రాక, పెట్టుబడులు అతి ఖరీదై, గిట్టుబాటు రేట్లు లేక కునారిల్లుతున్న రైతాంగం అప్పుల పాలై భూములు కోల్పోయి, వలస కార్మికులుగా మారితే, మరి కొంతమంది రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీని వలన తీవ్ర సంక్షోభంలో ఉన్న దేశ వ్యవసాయ రంగం సర్వనాశనం అవుతున్నదాన్నారు.

# తొర్రూరు వార్త

# ప్రచారంలో దూసుకుపోతున్న భూమయ్య

మంథని రూరల్ ప్రభాతవార్త:



కన్నాల గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కావటి భూమయ్య అందరికన్నా ప్రచారంలో ముందుగా దూసుకెళ్తున్నారు. భూమయ్య గెలుపు కోసం గ్రామానికి చెందిన అన్ని వర్గాలు వారు మద్దతుగా నిలిచి ప్రచారం చేస్తున్నారు. రైతులు, మహిళలు, యువకులు, వృద్ధులు అందరూ ఉంగరం గుర్తు గెలుపు కోసం కృషి చేస్తు న్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో కన్నాల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని భూమయ్య ప్రజలకు హామీ ఇస్తున్నారు. భూమయ్య గెలుపు కోసం గ్రామానికి చెందిన కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి తో పాటు పలువురు మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు మద్దతుగా నిలిచి గెలుపు కోసం కృషి చేస్తున్నారు.

## రత్నాదీప గెలుపు కోసం మహిళలు ఇంటింటి ప్రచారం

మంథని ప్రభాతవార్త;

మండలంలోని రచ్చపల్లి గ్రామపంచాయతీ లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జనగామ రత్నదీప నర్సింగరావు గెలుపు కోసం గ్రామానికి చెందిన మహిళలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుతోనే రచ్చపల్లి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు భావిస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి సారించి గ్రామంలోని మిగిలిపోయిన అభివృద్ధి పనులను చేయించే విధంగా చూస్తామని సర్పంచ్ అభ్యర్థి జనగామ రత్న దీప ప్రజలకు హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం కోసం గ్రామంలోని వర్గాల వారు ఏకతాటి పైకి వచ్చి ఆమె గెలుపు కోసం కృషి చేస్తున్నారు.



# రామగుండంలో అంబేడ్కర్ పార్క్ అభివృద్ధికి శ్రీకారం...

గోదావరిఖని ,ప్రభాతవార్త

: ....గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఏర్పాటు కాబోయే అంబేడ్కర్ పార్క్ అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈరోజు ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులతో కలిసి పార్క్ రూపకల్పన, సుందరీకరణ, ల్యాండ్‌స్కేప్, లైటింగ్, పాదదారులు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆర్జీ-1 ఏరియా జీఎం లలిత్ కుమార్‌కు పనులను త్వరితగతిన ప్రారంభించి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. దాదాపు కోటి



రూపాయల వ్యయం, రాబోయే రోజుల్లో రామగుండం ప్రాంతంలోనే ప్రత్యేక ఆకర్షణగా పార్క్, ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నామన్నారు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. "అంబేడ్కర్ పార్క్ రామగుండం ప్రజలకు అందం, ప్రశాంతత, సాంస్కృతిక వాతావరణం కలిగించేలా రూపొందించబడుతుంది. ప్రజలు గర్వంగా తిరిగే స్థలంగా మారేలా ప్రభుత్వం కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటోంది" అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి శ్రీనన్న, దీటి బాలరాజు, మహంకాళి స్వామి, ఎం.డీ. ముస్తఫా, కోదండరామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా ప్రతినిధి సన్నీ భాయ్, సోషల్ మీడియా నాయకులు ధూళికట్ట సతీష్, సింగరేణి ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తు చేసిన రిటైర్డ్ ఉద్యోగి

మంథని ప్రభాతవార్త;



మంథని మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో రోడ్డు సక్రమంగా లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నా యని భావించి రిటైర్డ్ ఉద్యోగి గట్టు కృష్ణమూర్తి తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి అందరి మన్ననలను పొందారు. ఆదివారం స్థానిక పెంజేరు కట్ట వీధిలో నుండి శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పై గుంతలు ఏర్పడి ప్రమాదకర పరిస్థితిలో ఉన్న విషయాన్ని గమనించిన కృష్ణమూర్తి తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. ఈ రోడ్డు ప్రమాదకరంగా ఉందని గతంలో మునిసిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు వార్డు ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు అంటున్నారు. తమ వార్డు తో ఎలాంటి సంబంధం లేకున్న రిటైర్డ్ ఉద్యోగి గట్టు కృష్ణమూర్తి తమ వీధిలో సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించడం పట్ల వార్డు ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థుల వింత ప్రచారం

మంథని ప్రభాతవార్త;

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచులు గా నామినేషన్ వేసిన వారు ఓట్లను అభ్యర్థించడంలో అనేక పాట్లు పడాల్సి వస్తుంది. సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన వారు ఉదయం, సాయంత్రం వేళలో గ్రామాల్లో ప్రచారం చేసుకుంటూ మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఇతర గ్రామాలకు వెళ్లి ప్రచారం చేసుకుంటున్నారు. మంథని మండలంలోని పలు గ్రామపంచాయతీ లోని ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవిస్తున్నారు. కాగా వారి ఓట్లు సొంత గ్రామాల్లో ఉండటంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు వారిని వెతుక్కుంటూ ఆయా గ్రామాల్లో ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని రచ్చపల్లి, సిరిపురం, దుబ్బపల్లి గుంజపడుగు, మల్లెపల్లి, విలోచవరం, పోతారం, అక్కేపల్లి, ఉప్పట్ల తదితర గ్రామాలకు చెందిన ఓటర్లు చాలామంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవిస్తున్నారు. ఒక్కో గ్రామం నుండి దాదాపు 100 నుండి 200 మంది వరకు ఇతర ప్రాంతాల్లో ఉండటంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు గ్రామంలో ఉదయం సాయంత్రం వేళలో ప్రచార నిర్వహిస్తూ మధ్యాహ్న సమయంలో వాహనాల్లో వెళ్లి వారు ఉంటున్న గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వింత పరిస్థితిని ఎదుర్కొంటున్న సర్పంచ్ అభ్యర్థులు ఓటర్ మహాశయులను కలవడానికి పడుతున్న తిప్పలతో తలలు పట్టుకుంటున్నారు.

## కాశ్మీర్ స్వీట్ హౌజ్ ప్రారంభం ..

. గోదావరిఖని ,ప్రభాతవార్త: .

. స్థానిక మార్కండేయ కాలనీలో ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కాశ్మీర్ స్వీట్ హౌజ్ ను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదివారం ఉదయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్వీట్ హౌజ్ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలుపుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రముఖ రహదారిపై ప్రారంభమైన ఈ కొత్త స్వీట్ హౌజ్ వాణిజ్యరంగానికి మరింత చైతన్యం తీసుకురాబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## సి ఎస్ ఐ సెయింట్ జాన్స్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్ కాలనీలోని సి ఎస్ ఐ సెయింట్ జాన్స్ చర్చిలో ఐజీసిసి గ్రూప్ యూత్ క్రిస్మస్ వేడుకలు సెక్రెటరీ బి.శామ్యూల్ రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఐజీసిసి గ్రూప్ చైర్మన్ రెవరెండ్ యు. సుధాకర్ హాజరై కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఏసు దేవుని వాక్యోపదేశం చేశారు. అనంతరం క్యాంప్ ఫైర్ నిర్వహించి, పలు క్రైస్తవ కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమం లో ఫాస్ట్ రేట్ చైర్మన్ కే.వాట్సన్, రెవరెండ్ దయాకర్, ప్రేసిబిటర్ కే. బ్యూలా వాట్సన్, ఫాస్ట్రేట్ సెక్రటరీ పి.జాన్ సుందర్, ట్రెజరర్ డి. అబ్రహం, స్టీవార్డ్ డేవిడ్ రాజ్, జి శ్రీనివాస్, ఐ రత్నకుమారి, సునీత మోహన్ రావు, దీపిక, పాల్గొన్నారు.

## కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌ను మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బండి ప్రకాష్ ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీ వల పదోన్నతి పై జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా నియమితులైన బండి ప్రకాష్కి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

## గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో ఏకగ్రీవం

. గోదావరిఖని, ప్రభాత వార్త:







. ప్రాంతీయ వ త్రి కా ర ం గా ని కి ప్రతిష్ఠాత్మకంగా ఉండే గోదావరిఖని ప్రెస్‌క్లబ్ కొత్త కార్యవర్గం ఏ క గ్రీ వ ం గా ఎన్నుకోబడింది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో సభ్యుల అభిప్రాయంతో ఏకగ్రీవం ప్రకటించగా, అధ్యక్షుడిగా దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ గౌడ్, కోశాధికారిగా తౌడబోయిన రాజ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.సభలో పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పత్రికారంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే హక్కులు, సౌకర్యాలు సాధించుకోవడం సులభమని సూచించారు. నూతన కార్యవర్గం పత్రికారంగ అభ్యున్నతికి కట్టుబడి పనిచేయాలని, ముఖ్యంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం దృష్టి సారించేలా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు మల్లావజ్జుల వంశీ, టిడబ్ల్యూజేయూ( 143 )జిల్లా ఉపాధ్యక్షుడు విలాసాగరపు శ్రీనివాస్ , ఆంధ్రజ్యోతి పాత్రికేయ మిత్రులు కేపీ శ్రీనివాస్, సాక్షి పాత్రికేయులు మొగిలిపాక శ్రీనివాస్ తదితరులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్ కొత్త అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి పరమైన భద్రత, శిక్షణా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. పత్రికారంగాభివృద్ధికి అందరూ కలసి పనిచేయాలని కోరారు.స్థానికంగా జర్నలిస్టుల నుండి ప్రజాప్రతినిధుల వరకు పలువురు ఈ ఎన్నికలను అభినందిస్తూ, కొత్త కార్యవర్గం రానున్న కాలంలో గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌ను మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.




## ఎన్నికల పనిలో అధికారులు బిజీబిజీ ..

## పోస్టల్ బ్యాలెట్ కు శ్రీకారం

*గూడూరు డిసెంబర్ 7 ప్రభాతవా*

జిల్లాలో తొలి విడత పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న గూడూరు మండలంలో ఈ నెల 11న పోలింగ్ జరగనుండగా ఆ ప్రక్రియ దిశగా చేపడుతున్న పనులతో అధికారులు బిజీబిజీగా ఉన్నారు. మండలంలోని 41 గ్రామపంచాయతీలకు గాను రాజన్నపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక జరగగా 40 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అదేవిధంగా ఈ పంచాయతీల పరిధిలో 3504 వార్డు స్థానాలకు గాను 36 స్థానాలు ఏకగ్రీవం కాగా ఇంకా 318 వార్డులకు పోలింగ్ జరగనుంది. మండల వ్యాప్తంగా ఈ ఎన్నికల్లో 48,570 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 40 సర్పంచ్ స్థానాలకు 120 మంది, 318 వార్డు స్థానాలకు 730 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. తొలి విడత ఎన్నికలకు సంబంధించి గత నెల 27 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా స్టేజి వన్ అధికారులు ఆ ప్రక్రియను పూర్తి చేశారు. ఆ తర్వాత పోలింగ్ ప్రక్రియ నిర్వహణ ఫలితాల వెల్లడి వరకు బాధ్యతలు నిర్వహించాల్సిన స్టేజి 2 అధికారులు విధుల్లో చేరి తమ పనులను కొనసాగిస్తున్నారు. పోలింగ్ కు ఉపయోగించే బ్యాలెట్ బాక్స్ లతోపాటు బ్యాలెట్ పేపర్లు కూడా మండల పరిషత్ కార్యాలయానికి చేరుకోగా బ్యాలెట్ పేపర్ల కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఇతర మండలాలకు ఎన్నికల విధుల్లో తరలి వెళ్తున్న ఈ మండలానికి చెందిన ఉద్యోగులు తమ తమ గ్రామాలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆదివారం నుండి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బ్యాలెట్ బాక్స్ ను ఏర్పాటు చేయగా మొదటిరోజు 17 మంది వరకు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిసింది. ఈనెల 9 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. మండలంలోని 41 గ్రామపంచాయతీలలో ఈనెల 11న పోలింగ్ నిర్వహణకు 350 పోలింగ్ బూత్ లను సిద్ధం చేసి ఉంచారు. ఎన్నికల విధుల్లో పాల్గొన నున్న పోలింగ్ అధికారులకు కూడా ఈనెల 6న ఒకరోజు శిక్షణ పూర్తి చేసిన అధికారులు వారికి పోలింగ్ మెటీరియల్ ఈనెల 10న పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియను పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఆరోజు నిర్వహించే వారాంతపు సంతను కూడా గ్రామపంచాయతీ అధికారులు రద్దు చేశారు. ఇదిలా ఉండగా సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచార పర్వాన్ని హోరాహోరీగా కొనసాగిస్తున్నారు. కళాబృందాల పాటలతో మైక్ లను హోరెత్తిస్తున్నారు. రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. గడపగడపకు తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు చోటు చేసుకోకుండా మరోవైపు పోలీసులు తమ నిరంతర నిఘాను కొనసాగిస్తున్నారు. ఎంపీడీవో సత్యనారాయణ, తహసిల్దార్ నాగభవానిల పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్నది.

# ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది

**- ప్రతీ ఒక్కరు ఓటు వేయాలి**

**- పోస్టల్ బ్యాలెట్‌కోసం ఫెసిలిటేషన్‌కేంద్రం ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించనున్న ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండవ, మూడవ విడతలుగా జరిగే గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబందించిన పోలింగ్‌లో ఆయా మండలాల్లో ఓటరుగా నమోదై, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు తాము ఓటరుగా నమోదైన సంబంధిత మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీఓ కార్యాలయం)లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో తమఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. మొదటి విడత పోలింగ్ వారికి డిసెంబర్ 9న, రెండవ విడత పోలింగ్ వారికి డిసెంబర్ 12న, మూడోవ విడత పోలింగ్ వారికి



డిసెంబర్ 15న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహిస్తారన్నారు. అన్ని మండలాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడినట్లు, ఓటర్ల జాబితా, వార్డు నంబర్ వివరాలు తెలియజేసేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తెలియజేశారు. మొదటివిడత ఎన్నికలు జరిగే చిల్పూర్ ఎంపీడీవో ఆఫీస్, ఘన్పూర్ రైతువేదిక, జాఫర్గడ్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్, లింగాలఘనపూర్‌లోని ఎంపీడీఓ ఆఫీస్, రఘునాథపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోస్టల్ బ్యాలట్‌ని వినియోగించుకోవచ్చున్నారు. ఈ సదుపాయం వినియోగించుకోవడానికి ఉద్యోగులు తమఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీతోపాటు ఎపిక్ (వోటర్ ఐడీ) జిరాక్స్ లేదా ఏదైనా ఒక గుర్తింపు కార్డును జతచేసి సంబంధిత ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ధృవీకరణ అనంతరం వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తారని, ఓటువేసిన తరువాత బ్యాలెట్‌ను నిర్దేశించిన కవర్‌లో ఉంచి, అక్కడ ఏర్పాటు చేసిన డ్రాప్‌బాక్సులో వేయాల్సిందిగా సూచించారు.

**- రిటర్నింగ్ అధికారులు పాటించాల్సిన ముఖ్యసూచనలు..:** ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ విధానంపై అవగాహన కల్పించాలి. ఫారం-14 స్వీకరించి, అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, ఎపిక్ ఇతర ఐడీని తప్పనిసరిగా జతచేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ జారీకి ముందు అన్ని పత్రాలను ఖచ్చితంగా ధృవీకరించాలని, పోస్టల్ బ్యాలెట్ జారీలో రిజిస్టర్ ఎంట్రీచేసి, ఓటరు సంతకం తీసుకోవాలని, ఓటర్ల జాబితాలో పీబీ అని ఎర్ర సిరాతో నమోదు చేయాలన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో గోప్యతకలిగిన ఓటింగ్ కేబిన్, సీల్‌చేసిన డ్రాప్‌బాక్స్ ఏర్పాటు చేయాలని, ఫారం-17 డిక్లరేషన్‌పై అధికారి అటెస్టేషన్ తప్పనిసరి అని తెలిపారు. మొత్తం ప్రక్రియ పోలీసుల తనిఖీ అనంతరం, వీడియో గ్రాఫీతో నిర్వహించాలని, అభ్యర్థులు/పోలింగ్ ఏజెంట్లు కూర్చునేందుకు సౌకర్యం కల్పించాలని సూచించారు.

# ఎన్నికల్లో సరికొత్త ట్రెండ్...! పైసా ఖర్చులేకుండా ప్రచారం..!

**- సామాజిక మాధ్యమాలే వేదికగా ప్రచారం**

**- సోషల్‌మీడియా యాప్‌లలో ప్రత్యేక గ్రూప్‌లు**

**- పోలీసుల ప్రత్యేక నిఘా**

**బచ్చన్నపేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

మద్దతుదారులు, గ్రామస్థుల సెల్‌ఫోన్ నంబర్లతో ప్రత్యేక వాట్సాప్‌గ్రూప్‌లు అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తల సోషల్ మీడియాలపై అధికారుల నిఘా తెలంగాణ రాష్ట్రంలో ఏ పల్లెలో చూసినా పంచాయతీ ఎన్నికల సందడే కనిపిస్తోంది. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు పలు వ్యూహాలు రచిస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే విస్తృత ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను తమ ప్రచారాస్త్రంగా ఉపయోగిస్తున్నారు. తద్వారా తాము గెలిస్తే ఏం అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ప్రజలకు



వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను విరివిగా తమ ఎన్నికల ప్రచారానికి వినియోగిస్తున్నారు. డిజిటల్‌యుగంలో సోషల్ మీడియాను ఉపయోగించి తమ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

**- సోషల్ మీడియాలో ప్రత్యేక గ్రూపులు..:** పంచాయతీ ఎన్నికల నామినేషన్లకు ముందు నుంచే ప్రత్యేక వాట్సప్, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియాలో వారి మద్దతుదారులు, గ్రామస్థుల సెల్‌ఫోన్ నంబర్లతో ప్రత్యేక వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో చేపట్టే పనులపై మినీ మేనిఫెస్టోలు, నేతల సందేశాలు, ఇతర హామీలు, రోజువారీ కార్యక్రమాలను పోస్ట్ చేస్తున్నారు. ప్రత్యర్థులు పెట్టే పోస్టులకు భిన్నంగా, ఆసక్తికరంగా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభ్యర్థి అనుచరగణం, కుటుంబ సభ్యులు కూడా వీటినే ఉపయోగించుకుంటున్నారు.

తక్కువఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసుకునేందుకు అవకాశముండటంతో చాలా మంది అభ్యర్థులు వీటినే ప్రధాన అస్త్రాలుగా వాడుతున్నారు.

**- పోలీసుల నిఘా:** మరోవైపు అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తల సోషల్ మీడియాలపై ఎన్నికల అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే మాటలు, మెసేజ్‌లు, ఫొటోలు తదితర పోస్టులను గుర్తించే పనిలోపడ్డారు. హద్దు మీరినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల నిఘా

**గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

పంచాయితీ ఎన్నికల సందర్భంగా మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘాను కొనసాగిస్తున్నారు. ఈనెల 11న మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ పోలింగ్ జరగనుండగా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించే క్రమంలో ముందస్తుగా కొన్ని గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. మండలంలోని గూడూరు, గుండెంగ, పొనుగోడు, ఏపూరు, గన్యచక్ర తండా, తేజావత్ రామ్ సింగ్ తండా గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఊట్ల, మట్టేవాడ, శ్రీ హనుమాన్ తండా గ్రామాలను నక్సల్స్ ప్రభావిత గ్రామాలుగా గుర్తించి అక్కడ మరింత ప్రత్యేక నిఘాను కొనసాగిస్తున్నట్లు



తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో సి ఆర్ పి సి 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాల నుండి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ట్రబుల్ మాంగర్స్, షీటర్స్, పొలిటికల్ ట్రబుల్ మాంగర్స్ గా గుర్తించిన 290 మందిని ఇప్పటికే బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఎస్సై గిరిధర్ రెడ్డి కోరారు.

# ప్రశాంతఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

**డిఎస్పి కృష్ణ కిషోర్**

**నర్సింహులపేట, డిసెంబర్07 ప్రభాతవార్త**



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు మరియు ప్రజలందరూ సహకరించాలని తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు. ఆదివారం నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా రెచ్చగొట్టే ప్రసంగాలు, సామాజిక మాధ్యమాలలో తప్పుడు సమాచారాలు షేర్ చేయకూడదని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీఓ కిన్నర యాకయ్య, సిఐ గణేష్, ఎస్సై మాలోత్ సురేష్ వివిధ రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు తదితరులు ఉన్నారు.

# అమ్మ అనాధాశ్రమం..కొడుకు ప్రజాక్షేత్రం

**కన్నతల్లి బాగోగులు చూడలేని కొడుకు**

**అందరూ ఉన్న అనాధను చేసిన కొడుకు కోడలు**

**ఊరుకోసం నేనంటూ రాజకీయ రంగప్రవేశం**

**తల్లికి అన్నం పెట్టనోడు ఊరునేం ఉద్దారిస్తాడంటున్న జనం**

**వరంగల్ సిటి డిసెంబర్7 ప్రభాతవార్త**



మానవత్వాన్ని మంట కలిపి అందరూ ఉన్నా ఏ దిక్కు లేని అనాధగా కన్న తల్లిని చేసి ప్రజా క్షేత్రంలోకి అడుగు పెట్టాడు ఓ తనయుడు. సుమారు సంవత్సర కాలం పాటు అనాధాశ్రమంలో తల్లిని ఉంచి భార్య, పిల్లలతో సంతోషంగా జీవనం సాగిస్తున్నాడు. కని పెంచిన తల్లి ప్రేమ కొడుకుకు మాత్రం బారం అయ్యింది. కన్న తల్లి మాత్రం పుట్టేడు దుఃఖంతో కుమిలి పోతుంది. కాటికి దగ్గర పడ్డ కన్నతల్లిని దగ్గరుండి బాగోగులు చూసుకోవాల్సిన కొడుకు కనికరం లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో వంచనగిరి గ్రామానికి చెందిన కొమ్ముల ఎల్లమ్మ మాత్రం నా కోసం తప్పకుండా నా బిడ్డ వస్తాడని ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. తన కొడుకు మాత్రం ఎవరు చూసుకొని విధంగా తన తల్లిని పైసలు ఖర్చు పెట్టి అనాధాశ్రమంలో దర్జాగా చూసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాననే ధీమాలో ఉన్నాడు కాబోలు. దర్జాగా కాలర్ ఎగురవేసి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టి సర్పంచ్ ఎన్నుకలకు నేను సైతం ఊరు కోసం అంటూ స్వరం వినిపిస్తున్నాడు. వంచనగిరి సర్పంచ్ ఎన్నికల బరి లో తన భార్యతో నామినేషన్ వేయించినట్టు గ్రామస్థులు, బంధువులు చర్చించు కుంటున్నారు. సర్పంచి బరి లో ఉన్న లేకున్న రాజకీయ చైతన్యం కల్గిన వ్యక్తి, సామాజిక స్పృహ కల్గిన వ్యక్తి కాదా. వృద్ధాప్యంలో తల్లిని దగ్గరుండి యోగక్షేమాలు చూసుకోని కొడుకు ఊరును ఏం ఉద్ధారిస్తాడంటు ఊరు జనం ముక్తకంఠంతో గళం వినిపిస్తున్నట్టు సమాచారం. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులు అనుభవించడం తెలుసు తల్లిని చూసుకోవడం తెలువదా అని వృద్ధుల సంక్షేమ సంఘాలు, ప్రజా సంఘాలు, గ్రామస్తులు మండి పడుతున్నారు. వృద్ధుల రక్షణ చట్టాలు అమలు చేసి కొడుకు పై చర్యలు తీసుకోవాలని వృద్ధాప్య సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజలు, మేధావులు, పలువురు కోరుతున్నారు.

